తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం
27 మార్చి 2026
పేజీలు : 8

# నిద్రమత్తు వదలండి.. మాడుగులపల్లి గ్రామస్తుల అల్టిమేటం!

# రోడ్డు మరమ్మతులు చేపట్టండి

## మాడుగులపల్లి రోడ్లపై నరక దర్శనం - గ్రామాలకు వెళ్లాలంటేనే వణుకు!

- మండల కేంద్రం నుండి గ్రామాలకు వెళ్లే దారిలో అగాధాల్లాంటి గుంతలు
- 200 మీటర్ల రోడ్డును పట్టించుకోని పాలకులు ప్రమాదాలకు నిలయం
- వడ్ల లోడు ట్రాక్టర్లు పల్టీ కొట్టే ప్రమాదం ప్రాణభయంతో రైతుల ప్రయాణం



గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

**మాడుగులపల్లి, మార్చి 26 (జనంసాక్షి):** మాడుగులపల్లి మండల కేంద్రం నుండి వివిధ గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి ప్రస్తుతం మృత్యుపాశంలా మారింది మండల కేంద్రం నుండి చెరువుపల్లి, దాచారం, నారాయణపురం, కన్నెకల్లు వంటి గ్రామాలకు వెళ్లే దారిలో సుమారు 200 మీటర్ల మేర రోడ్డు పూర్తిగా ధ్వంసమై అడుగుడుగునా లోతైన గుంతలు ఏర్పడ్డాయి. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ మార్గంలో ప్రయాణించాలంటేనే వాహనదారులు బెంబేలెత్తిపోతున్నారు.

**ప్రాణసంకటంగా మారిన వడ్ల రవాణా**

ప్రస్తుతం వడ్ల కొనుగోళ్ల సీజన్ కావడంతో, రైతులు తమ పంటను ట్రాక్టర్లలో లోడు చేసుకుని గ్రామాలనుండి మండల కేంద్రానికి వస్తున్నారు. అయితే, ఈ 200 మీటర్ల అధ్వానపు రోడ్డుపై లోడుతో ఉన్న ట్రాక్టర్లు వెళ్లడం ప్రాణసంకటంగా మారింది గుంతలు ఎంత లోతుగా ఉన్నాయంటే ఏ క్షణంలో ట్రాక్టర్ పల్టీ కొడుతుందో తెలియడం లేదు. ఎంతో కష్టపడి పండించిన పంట రోడ్డుపాలవుతుందేమోనని భయంగా ఉంది అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల నిర్లక్ష్యంపై నిప్పులు**

మండల కేంద్రం నుంచి గ్రామాలకు అనుసంధానంగా ఉన్న ఈ కీలక రహదారిని కనీసం పట్టించుకోకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం అధికారులు, ప్రజాప్రతినిధులు ఇదే దారిలో తిరుగుతున్నా, కనీసం గుంతలు పూడ్చే నాథుడే కరువయ్యారని మండిపడుతున్నారు. ద్విచక్ర వాహనదారులు రాత్రి వేళల్లో ఈ గుంతలు కనిపించక పడిపోయి తీవ్ర గాయాలపాలవుతున్నారు. గ్రామస్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, అధికారులు ఇప్పటికైనా నిద్ర మత్తు వదిలి యుద్ధ ప్రాతిపదికన ఈ 200 మీటర్ల రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వడ్ల సీజన్ పూర్తయ్యేలోపు శాశ్వత పరిష్కారం చూపకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని





## వక్ఫ్ భూముల రక్షణకు చర్యలు కోరుతూ చైర్మన్‌ను కలిసిన భువనగిరి నాయకులు

**భువనగిరి టౌన్, మార్చి 26 (జనం సాక్షి)**
భువనగిరి పట్టణానికి చెందిన నాయకులు రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అస్మతుల్లా హుస్సేన్‌ను కలిసి వక్ఫ్ భూముల పరిరక్షణపై వినతిపత్రం సమర్పించారు. పట్టణంలోని చెరువు కట్ట సమీపంలోని సర్వే నంబర్ 902లో ఉన్న సుమారు 3 ఎకరాలు 23 గుంటల భూమిని గతంలో ఈద్గా కోసం కేటాయించినట్లు తెలిపారు.అయితే కొందరు కబ్జాదారులు నకిలీ పత్రాల ఆధారంగా కోర్టులో స్టే తీసుకున్నారని, అయినప్పటికీ గత మూడు సంవత్సరాలుగా రంజాన్, బక్రీద్ పర్వదినాల సందర్భంగా అక్కడ నమాజ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తరపున న్యాయవాది హైకోర్టులో స్టేను రద్దు చేయించి, బక్రీద్ సందర్భంగా నమాజ్ నిర్వహించేందుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే ఆ ప్రదేశంలో మిగతా 8లో

## శ్రీ శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ముస్తాబు

### భక్తుల రద్దీకి భారీ ఏర్పాట్లు : సర్పంచ్ అనంతుల శ్రీనివాస్ గౌడ్



**నూతనకల్ మార్చి 26 (జనంసాక్షి)**
రాష్ట్రంలోరెండో భద్రాద్రిగా పేరుగాంచిన నూతనకల్ మండలం మిర్యాల గ్రామంలోని శ్రీ శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయం శ్రీరామనవమి వేడుకల వేళ అంగరంగ వైభవంగా ముస్తాబైంది కాకతీయుల కళావైభవానికి ప్రతీకగా నిలిచిన ఈ ఆలయం పండుగ సందర్భంగా భక్తులతో కిటకిటలాడనుంది పది రోజుల పాటు జరిగే ఉత్సవాలకు ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్, జనగామ జిల్లాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని గ్రామ సర్పంచ్ అనంతల శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ వారు తెలిపారు విద్యుద్దీపాలతో ఆలయం అలంకరించబడగా, పండుగ వాతావరణం నెలకొంది అయోధ్య నుంచి అరణ్యవాసానికి బయలుదేరిన శ్రీరాముడు, సీత, లక్ష్మణులు ఈ ప్రాంతంలో సేదతీరారని, ఆ జ్ఞాపకార్థంగా కాకతీయులు ఈ ఆలయాన్ని నిర్మించారని పూర్వికులు చెబుతున్నారు పలక రాముడిగా ప్రసిద్ధి చెందిన స్వామివారి వద్ద అక్షరాభ్యాసం చేస్తే విద్యలో రాణిస్తారనే విశ్వాసం ఉంది మహాభారతం, రామాయణ ఇతిహాసాలకు చెందిన శిల్పాలతో అలంకరించబడిన 80 అడుగుల గాలిగోపురం ఆలయానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది కాకతీయుల శిల్పకళా వైభవాన్ని ప్రతిబింబిస్తూ సందర్శకులను మిగతా 7లో

జనంసాక్షి

## ఘనంగా సీతారాముల కళ్యాణ వేడుకలు ప్రారంభం



**సూర్యాపేట (జనంసాక్షి):** శ్రీరామనవమి వేడుకలలో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని అలంకార్ సెంటర్ లో శ్రీసీతారామ వసంత కళ్యాణ మహోత్సవ కమిటి ఆధ్వర్యంలో శ్రీసీతారామ వసంత కళ్యాణ మహోత్సవం, 49వ వార్షికోత్సవం సందర్భంగా మూడు రోజుల పాటు నిర్వహించే వేడుకలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అంగరంగ వైభవంగా నిర్వహించే శ్రీరామనవమి వేడుకలకు స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను గీతా మందిరం నుండి అలంకార్ సెంటర్లోని కళ్యాణ మండపం వరకు భక్తులు సీతారామ నామ స్మరణతో ఊరేగింపుగా తీసుకువచ్చారు. పోతుగంటి మనోహర్, మమత దంపతులచే సీతారామ కళ్యాణ వేడుకల ప్రారంభం సందర్భంగా కలశ స్థాపన కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం కళ్యాణ వేడుకలకు మహిళలు పసుపు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం సీతారామ కళ్యాణ ఎదుర్కోలు మహోత్సవాన్ని నిర్వహించారు.నేడు అలంకార్ సెంటర్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కళ్యాణ మండపం వద్ద సీతారాముల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు నిర్వాహక కమిటి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి అధ్యక్షులు మిలా మహదేవ్, ప్రధాన కార్యదర్శి తోట శ్యామ్ ప్రసాద్ ఉపాధ్యక్షులు కాసం జగన్, గుడిపాటి సురేష్, సంయుక్త కార్యదర్శులు పోతుగంటి మనోహర్,బుర్ల మధు, వందనపు రజినీకాంత్, జూలకంటి ఉదయ్, నడిపల్లి ప్రవీణ్, మహంకాళి రమేష్, గుడిపాటి రమేష్, యామా లక్ష్మినారాయణ,వీరవెల్లి విజయ శంకర్, గుండా శంకర్, పాలవరపు రంగనాథ్, తోట శ్రీనివాస్, మురారిశెట్టి శ్రీధర్, గరినె ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్



**రామన్నపేట, మార్చి 26 (జనంసాక్షి):** మండలంలోని శోభనాద్రిపురం లో సీతా రామాంజనేయ స్వామి గుడి నుండి కాల్య శంకరయ్య ఇంటి వరకు నూతనంగా సిసి రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ కంచి మధుసూదన్ గురువారం శంకుస్థాపన చేశారు. గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి పవన్ కుమార్, వార్డ్ మెంబర్లు ముక్కాముల సతీష్, చిత్ర కంటి సునీత, జంగిలి రమణ, కంచి కుమారస్వామి, కంచి స్వామి, దేశోజు శ్రీనివాసచారి, గంగ దారి పద్మ వివిధ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి తై-బజార్ వేలం పూర్తి

### రూ.11.18 లక్షలకు పుట్ట శివకు దక్కింపు

**భువనగిరి టౌన్, మార్చి 26 (జనంసాక్షి)**
భువనగిరి పురపాలక సంఘం ఆధ్వర్యంలో 2026?27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తై-బజార్ వసూళ్లపై బహిరంగ వేలం గురువారం నిర్వహించబడింది. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ వేలంలో పుట్ట శివ, నిలిగొండ శివశంకర్, జి. రాజేష్ పాల్గొన్నారు.వేలం ప్రక్రియలో పుట్ట శివ (తండ్రి: కృష్ణ) అత్యధికంగా రూ.11,18,500/- పాట పాడి తై-బజార్ వసూళ్ల హక్కులను దక్కించుకున్నారు. ఈ మేరకు 2026?27 సంవత్సరానికి సంబంధించిన వేలం ప్రక్రియ పూర్తయినట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

# రామాలయ దేవాలయానికి విరాళం



**రామన్నపేట, మార్చి 26 (జనంసాక్షి):** మండలంలోని బోగారం గ్రామంలో ఉన్న రామాలయ దేవాలయానికి ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు,విద్యావేత్త చిన్నపాక శ్రీనివాసులు పద్మ దంపతులు శ్రీరామనవమి సందర్భంగా గుడి కలర్స్ కోసం రూ. 5016 తమ వంతు సహాయంగా విరాళం అందజేశారు. గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు.



## శివాలయము హుండీ లెక్కింపు

**హుజూర్ నగర్, (జనంసాక్షి):** పట్టణంలోనీ శ్రీ పార్వతీ భీమలింగేశ్వర స్వామి దేవస్థానమునకు 3 నెలల 20 రోజులకు హుండీల ద్వారా వచ్చిన ఆదాయం టీవీ చలపతి పర్యవేక్షణ అధికారి సమక్షంలో తెరిచి లెక్కించగా రూ. 48,253/-లు ఆదాయము వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గుజ్జుల కొండారెడ్డి గురువారం తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో కీతా మల్లికార్జున్ రావు, చిన్నం సురేష్, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, పొనుగుబాటి అశోక్, కుక్కడపు కోటేశ్వరరావు, అర్చకులు రెంటాల శ్రీనివాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్

# సభ్యుల నియామకం

**హుజూర్ నగర్, (జనంసాక్షి) :** ఈనెల 28న దేశవ్యాప్తంగా కోర్టుల్లో నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ హుజూర్ నగర్ కు సభ్యులను నియమిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. లక్ష్మిశారద ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా రెండవ అదనపు కోర్టు హుజూర్ నగర్ లోక్ అదాలత్ సభ్యులుగా కమతం నాగార్జున అడ్వకేట్ ను నియమిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మి శారద ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కోర్టుకు ప్రిసైడింగ్ అధికారిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మిశారద వ్యవహరించనున్నారు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టు లోక్ అదాలత్ సభ్యులుగా మిసాల అంజయ్య, ప్రిసైడింగ్ అధికారిగా కోదాడ సీనియర్ సివిల్ జడ్జి కె సురేష్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు కు లోక్ అదాలత్ సభ్యులుగా సిహెచ్ మహేష్, ప్రిసైడింగ్ అధికారిగా పి మారుతి ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు సభ్యులుగా గొట్ట ప్రశాంత్, ప్రిసైడింగ్ అధికారిగా షేక్ ఆయేషా సరిన్ నియమితులయ్యారు. ఈనెల 28 నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కు ఈ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ సభ్యులు మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ ప్రతి ఒక్కరు సద్వినియోగించుకోవాలని కోరారు.

## శాంతినికేతన్ పాఠశాలలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, మార్చి 26 (జనం సాక్షి):** పట్టణ కేంద్రంలోని శాంతినికేతన్ పాఠశాల ఆవరణలో గురువారం శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీరాముడు, సీత, లక్ష్మణుడు, అంజనేయుడు వేషధారణలో ఆకట్టుకున్నారు. చిన్నారులు కోలాటాలతో పాటు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించి అందరిని అలరించారు. పాఠశాల కరస్పాండెంట్ ఎడ్ల తిరుమలరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. చదువుతోపాటు వివిధ రంగాల్లో ప్రతిభను ప్రదర్శించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సి.హెచ్ సుధా, కే.లలిత, రవళి, సంధ్య, శారద, దివ్య, జ్యోతి, కేత, రమ్య, అనూష, సౌమ్య, మాధవి, దీపిక, ఆఫ్రిన్ తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధర తక్షణమే తగ్గించాలి

### సిపిఐ మండల కార్యదర్శి రామ్ చందర్



**టేకులపల్లి, మార్చి 26(జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధర తక్షణమే తగ్గించాలని సిపిఐ టేకులపల్లి మండల కార్యదర్శి గూగులోత్ రామ్ చందర్ డిమాండ్ చేశారు. అమెరికా, ఇరాన్ పై యుద్ధం కారణంగా ముడిచమురు ధరలు నిత్య అవసర వస్తువు ధరలు సామాన్యుడికి అందుబాటు లోకి పాలక ప్రభుత్వాలు తీసుకురావాలన్నారు. గ్యాస్ అందుబాటులో లేనందున గత పది సంవత్స రాల క్రితం ఏదైతే కట్టెల పోయిన వాడుతున్నారో, ప్రజలు కట్టెల పొయ్యికి అలవాటు పడే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి సామాన్యుడికి అందుబాటులోకి ఉండే విధంగా గ్యాస్ను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. పేద ప్రజల గ్యాస్ కొనలేక కట్టేలు లేక కొన్ని కుటుంబాలు పస్తులు ఉంటున్నాయని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గ్యాస్ కొరతని నివారించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని రామ్ చందర్ రిమాండ్ చేశారు.

## బొమ్మనపల్లి సెక్టార్ అంగన్వాడీ కేంద్రాల్లో సామూహిక శ్రీమంతాలు, అన్నప్రాసన్న, అక్షరాబ్యాసం



**టేకులపల్లి, మార్చి 26 (జనంసాక్షి):** టేకులపల్లి మండలం బొమ్మనపల్లి సెక్టార్ కొత్తతండా గ్రామపంచాయతీ కొత్త తండా-1 అంగన్వాడీ సెంటర్ లో సెక్టార్ సూపర్వైజర్ వాసవి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సామూహిక శ్రీమంతలు, అక్షరాబ్యాస, అన్నప్రాసన కార్యక్రమనికి ప్రాజెక్ట్ సీడీపీఓ తార అక్షరాబ్యాసాలు, శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా గర్భిణీలకు,పిల్లలకు, తల్లులకు అందిస్తున్న పోషకాలను ప్రతి ఒక్కరు పొందాలన్నారు. ఈ కార్యక్రామంలో బొమ్మనపల్లి సర్పంచ్ సుజాత,ఉప సర్పంచ్ నల్లమాసు శంకర్ , కొత్తతండా సర్పంచ్ తా రాచంద్, ఉప సర్పంచ్ కుమార్, సెక్రటరీ బత్తుల కృష్ణ చైతన్య,అంగన్వాడీ టీచర్స్ గుర్రంవిజయలక్ష్మి, విజయ, పద్మ, రోజా, రమణశ్రీ, గర్భిణీలు, పిల్లలు పాల్గొన్నారు.

## సూర్యాపేటలో సోమనాథ్ జ్యోతిర్లింగ దర్శనం

### ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు

**సూర్యాపేట(జనంసాక్షి):** వెయ్యి సంవత్సరాల చరిత్ర కలిగిన సోమనాథ్ మూల విరాట్ జ్యోతిర్లింగంను సూర్యాపేట పట్టణ భక్తులు దర్శించుకున్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని రవి మహల్ లో సూర్యాపేట ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోమనాథ్ మూల విరాట్ జ్యోతిర్లింగాన్ని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.సోమనాథ్ జ్యోతిర్లింగ దర్శనాన్ని సూర్యాపేట పట్టణ ప్రజలకు బ్రహ్మర్షి రిషి దేవవ్రత్ జి, సూర్యాపేట ఆర్ట్ ఆఫ్ లివింగ్ వారు కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు వంగవీటి రమేష్, బుద్ధ బిక్షపతి,సందీప్,బాణాల శ్రీనివాస్, రాధాకృష్ణ, నరేందర్ భరద్వాజ్ ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





# అక్షర సేద్యం నుంచి ప్రజాసేవ వరకు..

## డాక్టర్ కోడి శ్రీనివాసులు ప్రస్థానం

- ఉపాధ్యాయుడిలోని ఓర్పు.. • రాజకీయ నాయకుడిలోని చాకచక్యం..
- శిక్షణ, క్రమశిక్షణ బలమై... ఆచరణే ఆయువుపట్టై అన్నట్లుగా..
- ఎంత ఎదిగినా ఒదిగి ఉండడం" అనే సువర్ణ అక్షరాలను సుసాధ్యం చేస్తూ..
- సేవే మార్గం - అభ్యుదయమే గమ్యం"గా .. చండూరు రాజకీయాల్లో నవశకం..

**ఒక వ్యక్తి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే కేవలం అధికారం ఉంటే సరిపోదు, ఆ పదవికి వన్నె తెచ్చే సంస్కారం, సమాజం పట్ల అవగాహన ఉండాలి. చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ప్రస్థానాన్ని గమనిస్తే, ఒక సామాన్య ఉపాధ్యాయుడి నుండి ఒక మున్సిపాలిటీని శాసించే స్థాయికి ఎదగడం వెనుక దశాబ్దాల కఠోర శ్రమ, క్రమశిక్షణ కనిపిస్తాయి.**

### చండూరు రాజకీయాల్లో నవశకం..

ప్రజల సమస్యలను కేవలం వినడమే కాకుండా, వాటి మూలాలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. ఈ లక్షణమే ఆయనను ఇతర నాయకుల నుండి ప్రత్యేకంగా నిలబెడుతోంది. అధికారంలో ఉన్నప్పటికీ వినయంతో వ్యవహరించడం, ప్రతి సామాన్యుడికి అందుబాటులో ఉండడం ఆయన నాయకత్వంలోని ముఖ్యమైన గుణాలు. చండూరు మున్సిపాలిటీ అభివృద్ధి దిశగా ఆయన చేపట్టిన కార్యక్రమాలు గమనార్హం. పట్టణ సుందరీకరణ, రహదారుల అభివృద్ధి, పారిశుధ్య మెరుగుదల, తాగునీటి సమస్యల పరిష్కారం వంటి కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా పట్టణానికి కొత్త రూపు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. కార్యాలయంలో కూర్చొని ఆదేశాలు ఇవ్వడం కాకుండా, స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ.. పనులను పర్యవేక్షించడం ఆయన పని తీరు ఎంత నిబద్ధతతో ఉందో తెలియజేస్తుంది.ఇటీవలి కాలంలో ఆయనపై వచ్చిన "సింహం" పోలిక కేవలం ఒక రూపకం మాత్రమే కాదు.. అది ఆయన ధైర్యసాహసాలను ప్రతిబింబిస్తుంది. రాజకీయాల్లో ఎదురయ్యే సవాళ్లను తట్టుకుని ముందుకు సాగడం, అభివృద్ధి లక్ష్యాన్ని వదలకుండా నిరంతరం కృషి చేయడం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనం. ఈ ధైర్యం, పట్టుదల రాజకీయ నాయకుడంటే కేవలం ఎన్నికలప్పుడు కనిపించే వ్యక్తి కాదు, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సైనికుడని ఆయన నిరూపించారు. చండూరు మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి, పట్టణ అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు ఆయన అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఉపాధ్యాయుడిలోని ఓర్పు, రాజకీయ నాయకుడిలోని చాకచక్యం కలగలిపి ఆయన పాలన సాగిస్తున్నారు."శిక్షణ, క్రమశిక్షణ బలమై... ఆచరణే ఆయువుపట్టై" అన్నట్లుగా, ఆయన తనదైన శైలిలో చండూరు మున్సిపాలిటీని జిల్లాలోనే మేటిగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు.విద్య, రాజకీయం రెండు వేర్వేరు రంగాలైనప్పటికీ, రెండింటినీ సమన్వయం చేసుకుంటూ.. "సేవే మార్గం - అభ్యుదయమే గమ్యం"గా సాగుతున్న డాక్టర్ కోడి శ్రీనివాసులు ప్రయాణం నేటి తరం యువతకు ఆదర్శప్రాయం.

– చండూరు(జనంసాక్షి)

### గురువుగా అక్షర రూపం..

చదువుకున్న వాడే సమాజాన్ని మార్చగలడు అని నమ్మే శ్రీనివాసులు, తొలుత ఒక ఉపాధ్యాయుడిగా తన ప్రయాణాన్ని ప్రారంభించారు. వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన అనుభవం ఆయనను ఒక మంచి వక్తగా, విశ్లేషకుడిగా మార్చింది. ఒక ఉపాధ్యాయుడు సమాజాన్ని ఏ విధంగా చదువుతారో.., అదే దృక్పథంతో ఆయన రాజకీయాల్లోకి అడుగుపెట్టారు.

### గాంధీజీ విద్యా సంస్థల సారథిగా..

విద్యా రంగాన్ని కేవలం వృత్తిగా కాకుండా ఒక సామాజిక బాధ్యతగా భావించి, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్గా నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు.గాంధీజీ ఫౌండేషన్ స్థాపించి నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న తీరును చూస్తే ఆయన సేవలు నేటి సమాజానికి ఆదర్శప్రాయం గా నిలుస్తున్నాయి. అసాధ్యమైన "ఎంత ఎదిగినా ఒదిగి ఉండడం" అనే సువర్ణ అక్షరాలను సుసాధ్యం చేస్తూ.. క్రమశిక్షణ కలిగిన విద్యావేత్తగా, యువతను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే యజ్ఞంలో ఆయన ఎప్పుడూ ముందుంటారు.

# కస్నా తండాలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**ఖమ్మం రూరల్, మార్చి 26 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి కార్యక్రమాన్ని పల్లెల్లో పక్కాగా అమలు చేయాలనే నేపథ్యంలో ఖమ్మం రూరల్ మండలంలోని కస్నా తండా గ్రామ సర్పంచ్ బానోత్ పాపా ఆధ్వర్యంలో పారిశుద్ధ్యం పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గురువారం గ్రామంలోని పలు వార్డుల్లోని డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్త,మట్టిని జీపీ సిబ్బందితో తొలగించి, అంతర్గరోడ్లను శుభ్రం చేశారు. అనంతరం నర్సరీని సందర్శించారు. గ్రామం లోని నూతనంగా వేస్తున్నా అంతర్గత సీ సీ రోడ్లను పరిశీలించి రోడ్లు నాణ్యతగా వేయాలని కాంట్రాక్టర్ కీ సూచించి, నాణ్యత విషయంలో రాజీ పడవద్దని అన్నారు. అదేవిధంగా మొక్కలకు ప్రతిరోజూ రెండు పూటలా నీళ్లు పెట్టాలని సిబ్బందికీ సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేందర్,జీపీ సిబ్బంది పాల్గొన్నారు.





## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'లో

# భాగంగా వైద్య శిబిరం

**చింతపల్లి, మార్చి 26(జనంసాక్షి)** ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక -99 డేస్ లో భాగంగా గురువారం వీటి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము లో స్పెషలిస్ట్ వైద్యులచే మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు.,ఈ క్యాంపు లో నల్గొండ జనరల్ హాస్పిటల్ వైద్యులచే స్పెషలిస్ట్ సేవలు గోడకొండ్ల.ప్రజలువినియోగించుకున్నారు . జనరల్ ఫిజీషియన్ , ఆర్థోపెడిక్ , పిడియాట్రిక్ ,డెంటల్ , గైనకాలజిస్ట్ , కంటి వైద్యులచే ట్రీట్మెంట్ మరియు రక్త పరీక్షలు చేసారు ,ఈ కార్యక్రమమును గోడ కొండ సర్పంచ్ కే .వెంకటయ్య, , ఉప సర్పంచ్ ఖలీల్ ప్రారంభించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగము చేసుకున్నారు అని వైద్యాధికారి డా. వంశీకృష్ణ తెలిపారు . హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను ఒంటిపూట మాత్రమే నిర్వహించాలి

## తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్



**టేకులపల్లి, మార్చి 26(జనంసాక్షి):** రాష్ట్రంలోని ప్రాథమిక,ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలలను నిర్వహిస్తున్నట్లుగానే తెలంగాణ లోని అన్ని అంగన్వాడీ కేంద్రాలను వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా ఒంటిపూట మాత్రమే నిర్వహించేటట్లుగా ఉత్తర్వులు ఇవ్వాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు.వారు విలేకరులతో మాట్లాడుతూ 6 నుండి 14 సంవత్సరాల వయస్సు కలిగిన ప్రాథమిక, ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలల విద్యార్థులకు వేసవి ఎండల దృష్ట్యా ఒంటి పూట బడులు నిర్వహించి,వారి కంటే చిన్న వయసు కలిగిన 3 నుండి 5 సంవత్సరాల లోపు వయస్సు గల అంగన్వాడీ కేంద్రాల పిల్లలకు మాత్రం రెండు పూటలు నిర్వహించడం సరైనది కాదని,అరకొర వసతులతో విద్యార్థులు ఈ ఎండలను తట్టుకొని రెండు పూటలు అంగన్వాడీ కేంద్రంలో ఉండలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,పిల్లలకు వడదెబ్బ తగిలి అనారోగ్యానికి గురవుతారేమోనని తల్లి దండ్రులు ఆందోళన చెందుతున్నారని,ఈ ఎండ వేడిమి దృష్ట్యా పిల్లలను కేంద్రంలో రోజంతా ఉంచడం తల్లిదండ్రులకు ఇష్టం లేక ఇండ్లకు తీసుకు వెళుతున్నందున అంగన్వాడి కేంద్రాలను ఒంటి పూట మాత్రమే నిర్వహించేటట్టు వెంటనేఉత్తర్వులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. వేసవి ఎండల దృష్ట్యా అన్ని అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు సరైన వసతి సౌకర్యాలు,చల్లటి మంచినీటి సౌకర్యంతోపాటు చల్లటి మజ్జిగ ఇవ్వాలని కోరారు.

## దమ్మపేట బార్ అసోసియేషన్ ఎన్నికల్లో

# గొంది మురళీమోహన్ విజయం



**దమ్మపేట మార్చి 26 (జనంసాక్షి):** దమ్మపేటలో బార్ అసోసియేషన్ ఎన్నికలు ఉత్సాహంగా జరిగాయి. మండల కేంద్రంలోని మల్లారం గ్రామం లోని కోర్టు భవనంలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి గొంది మురళీమోహన్ పోటీ చేసి ఘన విజయం సాధించారు.అధ్యక్ష పదవిని గెలుచుకున్న అనంతరం గొందు మురళీమోహన్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన సహచర సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.బార్ అసోసియేషన్ సభ్యులకు ఎలాంటి సమస్యలు వచ్చినా ముందుండి పరిష్కరిస్తానని,అందరి సహకారంతో సంస్థ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మండలంలోని బార్ అసోసియేషన్ సభ్యులు,రాజకీయ నాయకులు, అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు,కాంగ్రెస్ నాయకులు కోయిల అచ్యుతరావు,జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యను తక్షణమే పరిష్కరించాలి

## ఎంపీడీవో జలంధర్ రెడ్డి



**వలిగొండ, మార్చి 26 (జనంసాక్షి)** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలం లోని లోతుకుంట గ్రామంలోని ఉన్న కస్తూర్బా పాఠశాలను ఎంపీడీవో జలంధర్ రెడ్డి, ప్రత్యేక అధికారి దుర్గ తో కలిసి పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి, సరుకులు నాణ్యత, పరిమాణాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు ఫుడ్ కమిటీ సభ్యులతో కూడా సమావేశం తెలుసుకున్నారు ఎలాంటి ఇబ్బందులు ఉన్న నిర్భయంగా తెలియపరచాలని సూచించారు. విద్యుత్ సమస్య కారణంగా నేటి సరఫరాల ఇబ్బందులు ఉన్నట్టు గుర్తించారు వెంటనే అధికారులతో ఫోను, లేక ద్వారా తెలియజేసి వేసవికాలం ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ సమస్య పరిష్కరించాలని ఆదేశించారు.

# వేదికల పై కాదు - పదవుల్లో కేడర్‌కు చోటు కావాలి

❑కాంగ్రెస్ పార్టీ సినియర్ కరకర్తల ఆవేదన.. ❑కోఆప్షన్ లేదా నామినేటెడ్ పదవులతో గౌరవించాలని మనవి..

❑పార్టీ కోసం 10 ఏళ్ళ త్యాగాల ఫలితమే ఈ రోజు కాంగ్రెస్ పార్టీ రాజ్య అధికారం..





**అశ్వరావుపేట మార్చి 26,(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యం తరువాత పదవుల జాతర ప్రారంభం కానున్న వేళ, పార్టీ కోసం ఏళ్ల తరబడి కష్టించి పనిచేసిన సీనియర్ నాయకులు, నిబద్ధత గల కార్యకర్తలకు తగిన ప్రాధాన్యం కల్పించాలని అశ్వారావుపేట నియోజకవర్గం వ్యాప్తంగా డిమాండ్ పెరుగుతోంది.ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీనే ఆధారంగా చేసుకుని, కష్టకాలాల్లో కూడా పార్టీకి అండగా నిలుస్తూ, ఎన్నో రాజకీయ అటుపోట్లను ఎదుర్కొన్నప్పటికీ వెనుదిరగని నాయకులు ఈ ప్రాంతంలో ఉన్నారని పలువురు పేర్కొంటున్నారు. గెలుపు సమయంలో మాత్రమే కాకుండా, పార్టీ కష్టాల్లో ఉన్నప్పటికీ అచంచలంగా నిలిచిన కేడర్‌కు ఇప్పుడు న్యాయం చేయాల్సిన సమయం వచ్చిందని అభిప్రాయపడుతున్నారు. ప్రత్యేకంగా కష్టకాలంలో అప్పటి ప్రభుత్వం అక్రమంగా కేసులు నమోదు చేసినప్పటికీ వాటిని లెక్కచేయకుండా ధైర్యంగా పార్టీ కోసం నిలిచిన కాంగ్రెస్ యోధులకే పదవులు ఇవ్వాలని, వారికి న్యాయం చేయాలని, ఈ అంశాన్ని హైకమాండ్ గుర్తించి తగిన నిర్ణయం తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు వేడుకుంటున్నారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించిన కార్యకర్తలు, నాయకులను గుర్తించి పదవుల్లో ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నారు. వేదికలపై మాటలకే పరిమితం కాకుండా, నిజంగా కష్టపడ్డ కేడర్‌కు పదవుల రూపంలో గౌరవం ఇవ్వాలని స్పష్టం చేస్తున్నారు.పార్టీకి అండగా నిలిచిన వారిని పక్కనబెట్టి కొత్తగా చేరిన వారికి ప్రాధాన్యం ఇస్తే కేడర్‌లో అసంతృప్తి పెరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. కాబట్టి, సీనియార్టీ, సేవాభావం, పార్టీ పట్ల నిబద్ధతను పరిగణనలోకి తీసుకుని పదవుల కేటాయింపు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ నేపథ్యంలో అశ్వారావుపేట నియోజకవర్గంలో కష్టపడి పనిచేసిన కేడర్‌కు న్యాయం చేస్తారా లేదా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# కోట మల్లారెడ్డికి మాతృవియోగం

## కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, మార్చి 26 (జనంసాక్షి):** మండలంలోని కనుముక్కుల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోట మల్లారెడ్డి తల్లి కోట యాదమ్మ మరణించడంతో, జిల్లా ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు ఎలిమినేటి సందీప్ రెడ్డి ఆమె భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమురెల్లి నర్సింహ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, మాజీ ఎంపిటిసి బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, జిల్లా బీఆర్ఎస్ నాయకులు ముత్యాల మహిపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ పగిళ్ళ రామిరెడ్డి, నోముల మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# స్కాలర్‌షిప్స్ విడుదల డిమాండ్‌తో విద్యాసంస్థల బంద్




**వెంటనే బకాయిలను విడుదల చేసి విద్యార్థులకు భరోసా కల్పించాలి**

**పి.వై.ఎల్ పట్టణ కార్యదర్శి పగడాల శివ**

**భూదాన్ పోచంపల్లి, మార్చి 26 (జనంసాక్షి):**
రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ గురువారం భూదాన్ పోచంపల్లిలో విజయవంతమైంది. బంద్‌లో భాగంగా మండలంలోని కాలేజీల్లో విద్యార్థులు తరగతులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పి.వై.ఎల్ పట్టణ కార్యదర్శి పగడాల శివ మాట్లాడుతూ ప్రభుత్వం స్కాలర్‌షిప్స్, రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదలలో నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. నిధులు అందక ప్రైవేట్ కాలేజీలు సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థు లను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని, దీనివల్ల పేద, మధ్యతరగతి విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగుతోందని తెలిపారు. వెంటనే బకాయిలను విడుదల చేసి విద్యార్థులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే పోరాటాన్ని మ రింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో పి.డి.ఎస్.యూ నాయకులు, విద్యార్థులు పోతగల నరసింహ, గోరుగంటి ముత్యాలు, కొలను మోహన్ రెడ్డి, ముషం ప్రవీణ్, అనిల్, చరణ్, వినయ్ కుమార్, ఉమేష్, వెంకటేష్, వర్షిత, కీర్తన, తులసి, తేజస్విని తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సాంబశివుని వర్ధంతి

**వలిగొండ, మార్చి 26( జనంసాక్షి)**
మండలంలోని దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన మాజీ మావోయిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి, బిఆర్ఎస్ పొలిటి బ్యూరో సభ్యుడు దివంగత కునపురి సాంబశివుని వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కునపురి కుటుంబ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, అభిమానులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# మాజీ సర్పంచులకు ఊరట

**పెండింగ్ బిల్లుల చెల్లింపునకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్**

**చండూరు, మార్చి 26 (జనంసాక్షి)**
గ్రామ పంచాయతీల్లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పనుల బిల్లుల చెల్లింపునకు ఎట్టకేలకు మోక్షం లభించింది. గతంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి నిధులు రాక ఇబ్బందులు పడుతున్న మాజీ సర్పంచులకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి ఈ పెండింగ్ బిల్లులను చెల్లించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. తమకు రావాల్సిన బకాయిల కోసం మాజీ సర్పంచులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. వారి విజ్ఞప్తులపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో ఈ అడుగు పడింది. ఏళ్ల తరబడి నిలిచిపోయిన బకాయిలు ఇప్పుడు లబ్ధిదారుల చేతికి అందనున్నాయి. ప్రభుత్వ నిర్ణయం పట్ల మాజీ సర్పంచులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయంతో గ్రామ పంచాయతీల్లో నిలిచిపోయిన ఆర్థిక లావాదేవీలు క్లియర్ అయ్యే మార్గం సుగమమైంది.

## మాజీ ఎంపీ ధర్మభిక్షం కు ఘన నివాళులు

**ఆశయాలను కొనసాగిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలి**

భూదాన్ పోచంపల్లి, మార్చి 26:
పట్టణ కేంద్రంలోని కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో మాజీ పార్లమెంట్ సభ్యులు బొమ్మగోని ధర్మభిక్షం గౌడ్ 15వ వర్ధంతిని సంఘం అధ్యక్షులు గునిగంటి మల్లేష్ గౌడ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ధర్మభిక్షం ఆశయాలను కొనసాగిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు తండా వెంకటేశం, కార్యదర్శి మక్తాల పోచయ్యతో పాటు తంతరపల్లి వెంకటేశం, కండె యాదయ్య, చెరుకు బిక్షపతి, చెరుకు అంజయ్య, బండి యాదగిరి, కోయిల నరసింహ, గడ్డం బాలరాజు, చెరుకు మల్లేశం, కట్కూరి పండు, తంతరపల్లి శ్రీనివాస్, ముప్పిడి శ్రీనివాస్, గునిగంటి రమేష్, కండె నరసింహ, కట్కూరి నరహరి, వేముల సుమన్, కట్కూరి ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## సూర్యాపేట జిల్లాకు బొమ్మగాని ధర్మభిక్షం పేరు పెట్టాలి

**బీసీ నేత ధనుంజయ నాయుడు**

**నేరేడుచర్ల (జనంసాక్షి) :**
సూర్యాపేట జిల్లాకు తెలంగాణ సాయుధ పోరాట యోధులు మాజీ శాసనసభ్యులు, మాజీ పార్లమెంటు సభ్యులు బొమ్మగాని ధర్మబిక్షం పేరు పెట్టాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. గురువారం నేరేడుచర్ల ప్రధాన కూడలిలో దివంగత నేత బొమ్మగాని ధర్మబిక్షం చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం మాట్లాడుతూ. దేశ స్వాతంత్రం కోసం అలాగే ఆ తరువాత జరిగిన ప్రపంచ ప్రఖ్యాత తెలంగాణ రైతాంగ పోరాటం లో పాల్గొని అసమాన పోరాటాల ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిలిచిన ధీరుడు అని అట్టడుగు వర్గాల కుటుంబాల పిల్లలు చదువుకోవాలనే ఆకాంక్షతో సూర్యాపేట కేంద్రంగా ప్రత్యేక హాస్టల్ ఏర్పాటు చేసి దాతల నుంచి విరాళాలు సేకరించి అట్టి సొమ్మును పేద కుటుంబాల పిల్లల చదువు కోసం వినియోగించి ఎందరినో గొప్ప వ్యక్తులుగా శక్తులుగా తీర్చిదిద్ది తన యావత్ జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేసి మూడుసార్లు శాసనసభ్యుడిగా రెండుసార్లు పార్లమెంటు సభ్యుడిగా గెలిచినప్పటికీ చిల్లిగవ్వ ఆస్తి సంపాధించకుండా నిరాడంబ జీవితం గడిపిన బొమ్మగాని ధర్మభిక్షం గారి పేరు సూర్యాపేట జిల్లాకు పెట్టడం ఎంతైనా సముచితంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, పాలక వీడు మండల సిపిఐ కార్యదర్శి ముళ్ళ జానయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్, జై గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొప్పుల లక్ష్మీనారాయణ బీసీ సంఘం నాయకులు ముత్యాల భాస్కర్ ,బుడిగే చంద్రయ్య గౌడ్, చామకూరి వీరయ్య గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, దొంతగాని వెంకటేశ్వర్లు గౌడ్, బండి శ్రీనివాస్ ,అనిల్ కొండ రాము గౌడ్, కిషన్ ,పాల్గొన్నారు.

## తమ్మినేని పరామర్శించిన సీపీఎం సీనియర్ నాయకులు

**ఖమ్మం రూరల్, మార్చి 26:(జనంసాక్షి)**
సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం కొన్ని రోజుల క్రితం అనారోగ్యానికి గురై హైదరాబాద్ లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందారు. చికిత్స అనంతరం మండలంలోని తెల్దారుపల్లి గ్రామానికి రావడంతో సీపీఎం సీనియర్ నాయకులు బత్తినేని వెంకటేశ్వరరావు, సిద్ధినేని కోటయ్య,రాయల వెంకటేశ్వరరావు,జాలారు సంగయ్య గురువారం తమ్మినేనిని పరామర్శించారు. ఈ సందర్భంగా తమ్మినేని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విశ్రాంతి అనంతరం ప్రజా జీవితంలోకి త్వరగా రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గతంలో చేసిన పోరాటాలు,తీపి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. వారి వెంట సీపీఎం నాయకులు మడిపల్లి వెంకన్న,దోనోజు గోవిందయ్య తదితరులు ఉన్నారు.



## తెలంగాణ సాయుధ పోరాట యోధుడికి ఘన నివాళులు



**చండూరు, మార్చి 26 (జనంసాక్షి)**
ప్రముఖ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, కమ్యూనిస్టు దిగ్గజం, మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం వర్ధంతి సందర్భంగా గురువారం చండూరులో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గీత కార్మికులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ధర్మభిక్షం విద్యార్థి దశ నుంచే నిజాం నిరంకు శత్వానికి వ్యతిరేకంగా పోరాడి తన ధైర్యాన్ని చాటుకున్నారు. ఆజన్మ బ్రహ్మచారిగా ఉంటూ తన జీవితాన్ని పూర్తిగా ప్రజా సేవకే అంకితం చేశారు. నిరాడంబరమైన జీవితాన్ని గడిపిన ఆయన, నేటి తరానికి ఆదర్శప్రాయుడని నాయకులు కొనియాడారు. ఆయన మూడుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు ఎంపీగా ఎన్నికై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం, ముఖ్యంగా గీత కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు చిరస్మరణీయమైనవి. గీత కార్మికుల సంక్షేమం కోసం ఆయన నిరంతరం శ్రమించారని, వారి హక్కుల పరిరక్షణలో ఆయన పాత్ర కీలకమని వక్తలు గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో గీత కార్మిక నాయకులు, అభిమానులు పాల్గొని, ధర్మభిక్షం ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని సంకల్పించారు.

## చండూరులో ఏప్రిల్ 1న తైబజార్ బహిరంగ వేలం



**చండూరు, మార్చి 26 (జనంసాక్షి)**
చండూరు మున్సిపాలిటీ పరిధిలో 2026-27 సంవత్సరానికి గానూ తైబజార్ బహిరంగ వేలాన్ని నిర్వహించ నున్నట్లు మున్సిపల్ కమిషనర్ మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలం పాటను ఏప్రిల్ 1వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించనున్నారు. ఆసక్తి గలవారు రూ. 2,000/- చెల్లించి దరఖాస్తు ఫారాలను పొందాల్సి ఉంటుంది. దరఖాస్తుతో పాటు రూ. 25,000/- డిపాజిట్ మొత్తాన్ని మరియు అవసరమైన ఇతర ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలి. దరఖాస్తులను సమర్పించడానికి మార్చి 31వ తేదీ సాయంత్రం 3 గంటల వరకు గడువు ఉంటుందని కమిషనర్ స్పష్టం చేశారు. నిర్దేశించిన గడువులోగా దరఖాస్తు చేసుకున్న వారు మాత్రమే వేలం పాటలో పాల్గొనడానికి అర్హులని ఆయన పేర్కొన్నారు.

# సెప్టెంబర్‌లో ఖమ్మం వేదికగా 'జాతీయ మహాసభలు' విజయవంతం చేయాలని పిలుపు

## వ్యవసాయాన్ని కాపాడండి,దేశాన్ని రక్షించండి




**ఖమ్మం, మార్చి 26, (జనంసాక్షి) :** వ్యవసాయాన్ని కార్పొరేట్ దాడుల నుంచి రక్షించాల్సిన అవసరం ఉందని అఖిల భారత కిసాన్ మజ్దూర్ సభ (ఏఐకేఎంఎస్) పిలుపునిచ్చింది. ఖమ్మంలో మార్చి 25, 26 తేదీలలో జరిగిన కేంద్ర కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు పలు కీలక తీర్మానాలు ఆమోదించాయి. జాతీయ అధ్యక్షుడు వేములపల్లి వెంకట్రామయ్య, ప్రధాన కార్యదర్శి ఆశిష్ మిట్టల్, నాయకుడు రబీందర్ సింగ్ పాటియాలా విలేకరులతో మాట్లాడారు. సెప్టెంబర్ 28?30 తేదీలలో ఖమ్మంలో జరిగే జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరుస్తూ తీసుకొస్తున్న కొత్త విధానాలను తీవ్రంగా వ్యతిరేకించారు. గ్రామ సభల ఆధారిత విధానానికి బదులుగా సరఫరా ఆధారిత పద్ధతిని అమలు చేయడం కార్మికులకు నష్టమని పేర్కొన్నారు. కేంద్ర నిధుల వాటా తగ్గింపు, తక్కువ వేతనాలపై ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త విద్యుత్ బిల్లు?2025ను ఉపసంహరించుకోవాలని, క్రాస్ సబ్సిడీల రద్దు, ప్రీపెయిడ్ మీటర్ల అమలు పేదలపై భారమవుతుందని తెలిపారు. అందరికీ 300 యూనిట్ల ఉచిత విద్యుత్, సాగునీటికి ఉచిత సరఫరా కల్పించాలని డిమాండ్ చేశారు. విత్తన బిల్లు?2025తో విదేశీ కంపెనీల ఆధిపత్యం పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పరీక్షించని విత్తనాల దిగుమతులు, మార్కెట్ నియంత్రణల సడలింపులు రైతుల స్వావలంబనను దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు దేశీయ వ్యవసాయానికి నష్టం కలిగిస్తాయని విమర్శించారు. అన్ని పంటలకు కనీస మద్దతు ధర (ఓూఖ) హామీ, రైతు రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. భూసేకరణ, భూదాన్ భూముల సమస్యలపై ప్రభుత్వ చర్యలను ఖండించారు. గిరిజన హక్కుల చట్టాలైన ఈఖీం, ఖఇూాంలను కచ్చితంగా అమలు చేయాలని కోరారు. అంతర్జాతీయ యుద్ధాలపై కూడా ఆందోళన వ్యక్తం చేస్తూ వెంటనే ఆపాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షులు సుశాంత్ ఝా, రాంబిక్స్, నిర్భయ సింగ్, బాలచంద్ర సడంగి, దుర్గాప్రసాద్, జితేందర్ సింగ్, హీరాలాల్, చిట్టిపాటి వెంకటేశ్వర్లు, వి.కోటేశ్వరరావు, ఎం.బిక్షపతి, మండల వెంకన్న, ధరంపాల్ సింగ్, శంభు ప్రసాద్, ఖమ్మం జిల్లా నాయకులు బజ్జూరి వెంకట్రామిరెడ్డి, వై.ప్రకాశ్ పాల్గొన్నారు.



# విద్యా సమస్యలు పరిష్కరించకపోతే సీఎం పర్యటన అడ్డుకుంటాం

**ఖమ్మం, మార్చి 26, (జనంసాక్షి) :** ఫీజు రీయింబర్స్మెంట్, పెండింగ్ స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పిడిఎస్యు ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో విద్యార్థి ఉద్యమం ఉద్ధృతమైంది. ఈనెల 26న నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని నాయకులు తెలిపారు. అనంతరం ఎస్ఆర్ బీజీ ఎన్ఆర్ డిగ్రీ కళాశాల ఎదుట రాస్తారోకో నిర్వహించగా, పోలీసులు జోక్యం చేసుకుని పలువురిని అదుపులోకి తీసుకుని 2 టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విద్యారంగ సమస్యలను ప్రస్తావిస్తే అక్రమ అరెస్టులకు పాల్పడటం సిగ్గుచేటని పిడిఎస్యు నాయకులు విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో పిడిఎస్యు ఖమ్మం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గోకినపల్లి మస్తాన్ మాట్లాడుతూ తెలంగాణ బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం 8.7 శాతం నిధులు కేటాయించడం సరిపోదన్నారు. పేద విద్యార్థులు స్కాలర్షిప్‌లపై ఆధారపడి చదువుకుంటున్నారని, ఫీజులు చెల్లించకపోతే ప్రైవేట్ కళాశాలలు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాయని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలని, విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోతే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అజయ్, శ్రీకాంత్, నరసింహ, సంజయ్, నందకిషోర్, మహేష్ బాబు, వేణు, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కళ్ళజోళ్ళు అందజేత

**మధిర, మార్చి 26 (జనంసాక్షి) :** ప్రభుత్వ వైద్యశాల వైద్య బృందం పీఎం శ్రీ జడ్పిహెచ్ఎస్ మడుపల్లి లో పలు దృష్టిలోపాలున్న విద్యార్థులకు వారి అనుగుణమైన కళ్ళజోళ్లను బుధవారం అందించడం జరిగింది. అక్షయ త్రిపుర, సుసన్న, వర్షిత, అనన్య ,ప్రవల్లిక, మణికంఠ నారాయణ, కుష్బూ, కల్పన తదితరులకు కళ్ళజోళ్ళు అందించారు.అలాగే 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చక్కటి అవగాహన కల్పించి సంతులిత ఆహారం, నీరు, పీచు పదార్థాలను ఆహారంలో చేర్చుకోవాలని కీలకమైన సూచనలు సూచించారు ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ప్రేమ్ కుమార్, డాక్టర్ రాగసుధ నర్సుల బృందం తోపాటు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బూసా కోటేశ్వరావు గారు ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





# విద్యుత్ శాఖ కార్మికుల ధర్నా

**మధిర, మార్చి 26 (జనంసాక్షి):** విద్యుత్ శాఖ లో ఆర్టిజన్స్, అన్ మ్యాన్ వర్కర్స్ మరియు పీస్ రేట్ కార్మికులు వారి సమస్యలను నెరవేర్చాలని కోరుతూ ఎఇంఏంఅ ఆధ్వర్యంలో గురువారం మధిర డివిజన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఆర్టిజన్ కార్మికులకు ంఖూఇః రూల్స్ వర్తింపజేయాలని, అన్మాండ్ కార్మికులను ఆర్టిజెన్లుగా గుర్తించాలని, అదేవిధంగా పీస్ రేట్ పై పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం కల్పించాలని కోరుతూ ఈరోజు మధిర డివిజన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, వారి సమస్యల వినతి పత్రాన్ని మధిర డివిజన్ డిఈ బండి శ్రీనివాసరావు గారికి మధిర సబ్ డివిజన్ ఏడిఈ అనురాధకి సమర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ప్రధాన కార్మిక సంఘాలైన 327 యూనియన్, 1104 యూనియన్, టిఆర్వికేఎస్ మరియు సిఐటియు అనుబంధ సంస్థలు ప్రత్యక్షంగా పాల్గొని పూర్తిస్థాయిలో కార్మికులకు మద్దతు తెలియజేశారు.

## మండల ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు ముద్దసాని కిరణ్ రెడ్డి ం



**వలిగొండ, మార్చి 26 ( జనంసాక్షి) :** మండలం మత్స్య గిరి గుట్ట మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి శ్రీరామనవ పండుగ సందర్భంగా మాట్లాడుతూ రా..మా... అంటే కేవలం రెండు అక్షరాలు కాదు.. అదో మహా శక్తి మంత్రం. ఓం నమో నారాయణ అనే అష్టాక్షరి మంత్రం నుండి 5 అక్షరమైన రా.. ను గ్రహించి శివ పంచాక్షరి మంత్రమైన నమశ్శివాయలోని రెండు అక్షరమైన మా.. ను కలిపి రాము అని రామునికి నామకరణం నిర్ణయించినారు. రామ నామము ఒకసారి పలికితే విష్ణు యొక్క వెయ్యి నామాలు పలికిన పుణ్యం లభిస్తుంది. ధర్మానికి ప్రతిరూపమైన శ్రీరాముని కీర్తిస్తూ భక్తజనం పండుగ జరుపుకుంటున్న శుభ తరుణమిది. శ్రీ మహావిష్ణువు త్రేతా యుగంలో ధర్మస్థాపన కోసం శ్రీరామునిగా అవతరించిన దినమే శ్రీరామ నవమి నుండి ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరారు.



# ఉక్కపోతకు గురవుతున్న అంగన్ వాడి చిన్నారులు

## అంగన్‌వాడీ చిన్నారులకు ఒంటిపూట బడులు పెట్టాలి
## అంగన్వాడీ కేంద్రాల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలి
## మద్దాల ప్రభాకరరావు సీఐటీయూ జిల్లా నాయకులు

**మధిర, మార్చి 26 (జనంసాక్షి):** ఎండల తీవ్రత దృష్ట్యా పాఠశాలల్లో ఒంటిపూట బడులు ప్రభుత్వనీ నిర్వహిస్తుందని, ఎండాకాలం దృశ్య అంగన్వాడి కేంద్రాలను కూడా ఒంటిపూట బడులు నడపాలని సిఐటియు నాయకుడు డిమాండ్ చేశారు. ఆ అంగన్ వాడి కేంద్రాల్లో ఉండేది అసలే చిన్న పిల్లలు వేసవి ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరుగుతున్నాయి ఎండ తీవ్రత ఉక్కబోత తో అద్దె భవనాల్లో చిన్నచిన్న అంగన్వాడి కేంద్రాలలో ఉండే చిన్న గదుల్లో ఆడుకోవడం, పడుకోవడం చిన్నారులు మరింత అవస్థ పడుతూ సాయంత్రం నాలుగు గంటల వరకు వేడికి తట్టుకోలేక చిన్నారులు అంగన్ వాడి కేంద్రాలలో ఉండలేకపోతున్నారు. ఆ సమయంలో కనీసం ఆ కేంద్రాల్లో చల్లని తాగనీరు కూడా లేకపోవడంతో వేడి నీళ్లు తాగలేక దాహూర్తితో చిన్నారులు ఇబ్బంది పడుతున్నారని ప్రతి ఒక్క అంగన్వాడి కేంద్రానికి వాటర్ ఫిల్టర్ ఏర్పాటు, మౌలిక సదుపాయాలు కల్పించాలని. ఎండ ప్రభావ,అధిక ఉష్ణోగ్రత తీవ్రత అధికంగా ఉండడంతో పిల్లలు ఉక్కపోతకు గురవుతున్నారని. చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యాశాఖ, ఉన్నత అధికారులు,ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల్లో కూడా ఒంటిపూట బడి విధానం వెంటనే అమలు చేయాలనీ సిఐటియు జిల్లా నాయకులు మద్దాల ప్రభాకరరావు డిమాండ్ చేశారు.

## ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో

# బేటి బచావో బేటి బడావో

ఈరోజు సంగారం గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఐసిడిఎస్ వారి అధ్వర్యంలో బేటి బచ్చావొ బేటి బడవొ బాల్యవివాహాలు పై మరియు డ్రాప్ అవుట్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. దినికి చైర్మన్ సర్పంచ్ ఈసం రమేష్ మరియు అంగన్వాడీ సూపర్వైజర్ శశికళ కన్వీనర్ వసుంధర పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ స్కూల్ హెడ్మాస్టర్ హరికృష్ణ ఉఖూ పెద్దులు GPO బిక్షం విలేజ్ పోలిస్ అధికారి భీమ్ ANM వెంకటమ్మ ఆశ వర్కర్ నాగమణి సంఘబంధం అధ్యక్షురాలు పద్మ యూత్ అధ్యక్షులు తరి రవికుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు : డివైఎఫ్ఐ పట్టణ కమిటీ

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి, అధ్యక్షుడు మిసాల వీరబాబు, ఇందిరాల నరేష్ లు అన్నారు. గురువారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నిర్వహించిన "ఛలో అసెంబ్లీ ముట్టడి" కార్యక్రమానికి హాజరుకావడాన్ని అడ్డుకునేందుకు, తెల్లవారుజామున డివైఎఫ్ఐ హుజూర్ నగర్ పట్టణ కమిటీ నాయకులను, పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం నిరుద్యోగ యువత గళాన్ని అణచివేయడానికి అక్రమ అరెస్టులకు పాల్పడుతుందని, ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు.




**ఛలో అసెంబ్లీ ముట్టడి డిమాండ్లు:**
కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన యూత్ డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలి. అన్ని ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల భర్తీకి తక్షణమే నోటిఫికేషన్లు విడుదల చేయాలి. నిరుద్యోగ భృతి నెలకు రూ. 4,000 వెంటనే ఇవ్వాలి. రాజీవ్ యువ వికాస్ పథకాన్ని తక్షణమే అమలు చేయాలి. క్రీడా రంగం అభివృద్ధికి రూ. 1000 కోట్లు కేటాయించాలి. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కమిటీ సభ్యులు రామాల అనిల్, నక్కినబోయిన శంకర్, గొబ్బి రాము, సాయి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## హ లియా మున్సిపాలిటీ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు

**హాలియా, మార్చి26 జనంసాక్షి :**
హాలియా మున్సిపాలిటీ ప్రజలకు మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ హాలియా రామాలయంలోని, అనుములలో శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా జరగనుంది. 27.03.2026 న ఉదయం 11:45 నిమిషాలకు ఘనంగా జరుగనుంది. ఈ పవిత్ర కార్యక్రమానికి మున్సిపాలిటీప్రజలు సాంప్రదాయపరంగా మగవారు పంచ కట్టులో వస్త్రాలు ధరించి విచ్చేసి, స్వామివారి కృపకు పాత్రులు కాగలరని అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని తెలిపారు.



## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం




**పాలకవీడు (జనంసాక్షి)**
మండలంలో బొత్తలపాలెం గ్రామంలోని పీఎంశ్రీ ఎంపీపీఎస్ బొత్తలపాలెం పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికారులుగా, ఉపాధ్యాయులుగా,కలెక్టర్ గా టంగుటూరి భవ్యశ్రీ, జిల్లా విద్యాశాఖ అధికారిగా కడప అవంతిక, ఎంపీపీగా పోతుగంటి యామిని, ఎంపీడీఓ గా పాలకట్ల వర్షిత, మార్తా సాయిరాం, ఎమ్మార్వో గా నాగెల్లి జగన్, పోతుగంటి మను, మండల విద్యాశాఖ అధికారిగా బొమ్మకంటి మహాలక్ష్మి, ప్రధానో పాధ్యాయులుగా షేక్ సన, పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమ యొక్క ప్రతిభను ప్రదర్శించి చాలా చక్కగా విద్యార్థులకు పాఠాలు చెప్పారు. ఈ కార్యక్రమం వలన పిల్లలు లో వున్నా నీగుఢమైన శక్తి బయటకు వస్తుందని, విద్యార్థులు తమ భవిష్యత్ లో ముందుకు వెళ్ళడానికి, మంచి స్థాయికి వెళ్లడానికి ఇప్పుడు వారు చేసే రోల్ అనేది చాలా ఉపయోగపడుతుంది అని ప్రధానోపాధ్యాయులు ప్రగడ శేఖర్ అన్నారు.

### శ్రీశ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ముస్తాబు

# భక్తుల రద్దీకి భారీ ఏర్పాట్లు

### సర్పంచ్ అనంతుల శ్రీనివాస్ గౌడ్

ఆకట్టుకుంటోంది కళ్యాణం సంతానం కోరికలు తీరుతాయన్న నమ్మకం ఇక్కడ జరిగే సీతారాముల కళ్యాణోత్సవంలో సేవలు చేస్తే పెళ్లికాని వారికి ఏడాదిలోగా వివాహం జరుగుతుందని, గరుడ ముద్ద పొందిన దంపతులకు సంతానం కలుగుతుందని భక్తులు విశ్వసిస్తున్నారు. వేడుకల షెడ్యూల్అం కురార్పణ హోమాలతో ప్రారంభమయ్యే వేడుకలు సీతారాముల కళ్యాణం, రథోత్సవం,బండ్లు తిరుగుట కార్యక్రమాలతో ఎనిమిదో రోజు నెలవారంతో ముగియనున్నది అని ఆలయ అర్చకులు తెలిపారు.



# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

### చింతకాని ఎస్సై

**చింతకాని, మార్చి 26 (జనంసాక్షి):**
రోడ్డు భద్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకున్నప్పుడే రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చని చింతకాని ఎస్సై వీరేందర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, రోడ్డు ప్రమాదాల వల్ల జరుగుతున్న ప్రాణనష్టాన్ని తగ్గించి ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా గమ్యానికి చేరాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్' మూడో విడత అవగాహన కార్యక్రమం కింద గురువారం చింతకాని మండలంలోని కోడుమూరు గ్రామంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లనే జరుగుతున్నాయని వెల్లడించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, హెల్మెట్ మరియు సీటుబెల్ట్ వాడకంలో నిర్లక్ష్యం వంటి అంశాలు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయని చెప్పారు.ఈ పరిస్థితిని మార్చేందుకు కేవలం శిక్షలు సరిపోవని, ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని భావించి 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు మరియు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాల్లో కూడా ఈ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టి ప్రజలకు రోడ్డు భద్రతపై చైతన్యం కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి బాధ్యతాయుతంగా వ్యవహరిస్తేనే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన పిలుపునిచ్చారు.

# ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం



**సూర్యాపేట(జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల శ్రీరామ లింగేశ్వర సహిత త్రిశక్తి అయ్యప్ప, ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో గురువారం శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు రెంటాల సతీష్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణంను లోక కళ్యాణార్థం కనుల పండువగా నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అనంతుల గణేష్ రామలింగయ్య, ధర్మకర్తలు అనంతుల సూర్యనారాయణ, అనంతుల సందీప్ కుమార్,అనంతుల దుర్గాప్రసాద్,అనంతుల శ్రీనివాస్, అనంతుల యుగేందర్, అర్చకులు దుర్గాప్రసాద్ శర్మ, జునూతల శ్రీనాథ్ శర్మ, సిబ్బంది వెంకటేశ్వర్లు, భక్తులు పాల్గొన్నారు.

# అరుదైన ప్రజా నాయకుడు కామ్రేడ్ ధర్మాభిక్షం

### సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో, తెలంగాణ ప్రాంతంలో అరుదైన సిపిఐ ప్రజా నాయకుడు కామ్రేడ్ ధర్మాభిక్షమని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం హుజూర్ నగర్ సిపిఐ కార్యాలయంలో సిపిఐ జాతీయ నాయకులు కామ్రేడ్ ధర్మాభిక్షం వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నల్లగొండ జిల్లాలో 3 వేరువేరు నియోజకవర్గాల నుండి 3 సార్లు వరుసగా ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయాలు సాధించి అరుదైన ఘనతను సొంతం చేసుకున్న మహా నాయకుడు అన్నారు. నల్లగొండ ఎంపి వరుసగా రెండుసార్లు




విజయం సాధించి పేద ప్రజలకు, గీత కార్మికులకు అనేక సేవలు అందించారన్నారు. గీత కార్మికుల సంఘం స్థాపించి వారి తరపున అనేక పోరాటాలు చేసి వారి సంక్షేమం కోసం ప్రమాద బీమా, ఎక్స్ గ్రేషియా, వృత్తి భద్రత కల్పించేందుకు అనేక పోరాటాలు చేసి విజయం సాధించారన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీను, కొప్పోజు సూర్యనారాయణ, దేవరం మల్లేశ్వరి, దొంతగాని సత్యనారాయణ, జడ శ్రీనివాస్, యల్లావుల రమేష్, కందుల వెంకటేశ్వర్లు, చేన్న గాని సైదులు, జడ వెంకన్న, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యల పరిష్కారానికే గ్రామ సభలు

**చింతపల్లి, మార్చి 26(జనంసాక్షి)**
చింతపల్లి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామం లో గ్రామ సర్పంచ్ నల్ల సుమిత రఘుమారెడ్డి అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు.ఈ కార్యక్రమం లో నీటి సరఫరా పై ,వీధి దీపాలపై,పారిశుధ్యం పై ,గ్రామ పంచాయతీ ఆదాయ వ్యయాలపై చర్చించారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామానికి ఇంటర్నల్ సి సి రోడ్స్ రావడం జరిగింది,త్వరలో పనులు మొదలు పెట్టబోతున్నాం మరియు రైతులు పండించిన ధాన్యం నిల్వచేయడానికి వ్యవసాయ గోదాం రావడం జరిగింది అని తెలిపారు.అనేక అభివృద్ధి పనులను తీసుకు రావడానికి నా సాయశక్తుల కృషి చేస్తానని. మరియు గ్రామనికి అధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పథంలో కి తెచ్చి ఆదర్శనీగ తీర్చి దిద్దుతానని అన్నారు... గ్రామం లో ఎటువంటి సమస్య ఉన్న తన దృష్టి కి తీసుకురావాలి కోరారు.ఎండాకాలం మొదలైంది కాబట్టి నీటి సరఫరా కి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి పెద్ద పీట వేస్తుంది అందులో భాగంగా వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ లో 3రొటీవేటర్లు మన గ్రామానికి రావడం జరిగింది. ఒకటి 1 గ్రామానికి చెందిన శిరసన గండ్ల శ్రీరాములు కి సర్పంచ్ గారిచే అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నల్ల రఘుమారెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్ ,వార్డ్ మెంబర్ లు, అధికారులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.







## వక్ఫ్ భూముల రక్షణకు చర్యలు కోరుతూ చైర్మన్‌ను కలిసిన భువనగిరి నాయకులు

ప్రభుత్వ సహకారంతో నిధులు కేటాయించి ఈద్గా నిర్మాణం చేపట్టాలని కోరారు. భువనగిరిలో కబ్జాలకు గురవుతున్న వక్ఫ్ బోర్డు భూములను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని చైర్మన్‌ను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎం.డి. అవేస్ చిష్టి, న్యాయవాది ఎం.డి. అబ్దుల్ రహీం, మున్సిపల్ కౌన్సిలర్ ఎం.డి. షఫీక్ అహ్మద్, ఎం.డి. మజార్, ఎం.డి. ముజీబ్, ఎం.డి. ఇక్బాల్ చౌదరి, ఎం.డి. కాజం, ఎం.డి. ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరూ అగ్రిసంపత్తి ఎఫ్ పి ఓ డ్రోన్ ను సద్వినియోగం చేసుకోవాలి

**మేళ్లచెరువు (జనంసాక్షి)**
వ్యవసాయ యాంత్రీకరణ కార్యక్రమంలో భాగంగా రైతు లందరూ అగ్రిసంపత్తి ఎఫ్ పి ఓ డ్రోన్ ను సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ రవికుమార్ అన్నారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలను ఆశిస్తున్న పురుగులకు, దోమ, తెగుళ్ల నివారణకు, కలుపు




నివారణకు అనేక రకాల మందులను విచక్షణారహితంగా పిచికారి చేసి రైతులు ఆరోగ్యాలు పాడు చేసుకోవద్దన్నారు. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ యాంత్రికరణ కార్యక్రమంలో భాగంగా డ్రోన్లను 40 శాతం సబ్సిడీ తో ఇస్తుందన్నారూ. మొట్టమొదటగా మేళ్లచెరువు మండల కేంద్రంలో నడుస్తున్న అగ్ని సంపత్తి ఎఫ్ పి వో డ్రోను ను రైతులందరూ వినియోగించుకుని లబ్ది పొందాలని కోరారు. ఎంతో నమ్మకం ఉంచి సూర్యాపేట జిల్లాలోనే మొదటి డ్రోన్ ను మాకు అందించినందుకు వ్యవసాయ అధికారులకు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. రైతులందరూ అగ్రిసంపత్తి ఎఫ్ పి ఓ లో సభ్యత్వం తీసుకుని డ్రోన్ సేవలే కాకుండా మరిన్ని వ్యవసాయ సేవలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ బేత సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మూడవసారి ఎండి మజీద్

### ప్రధాన కార్యదర్శిగా యాదాసు యాదయ్య

**రామన్నపేట, మార్చి 26 (జనంసాక్షి):** రామన్నపేట బార్ అసోసియేషన్ కు పోటాపోటీగా జరిగిన



ఎన్నికల్లో మూడోసారి అధ్యక్షులుగా ఎండి మజీద్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా యాదాసు యాదయ్య ఉపాధ్యక్షులుగా సంగిశెట్టి బాలరాజు సహాయ కార్యదర్శిగా దినేష్ కోశాధికారి కూనూరు శ్రీనివాస్, స్పోర్ట్స్ అండ్ కార్యదర్శిగా శ్రవణ్ కుమార్, లేడీ రిప్రెసెంటివ్ గా రోసమ్మ థామస్, కార్యవర్గ సభ్యులుగా పాల్వంచ జగతయ్య, సోమ సతీష్ రెడ్డి, సయ్యద్ అజిజుద్దీన్ ఎన్నికైనట్టుగా ఎన్నికల అధికారి యేళ్ల శ్రీశైలం ప్రకటించారు. కొత్త కార్యవర్గాన్ని పలువురు న్యాయవాదులు అభినందించారు.

## పోగొట్టుకున్న 10 మొబైల్ ఫోన్లు రికవరీ



**చింతపల్లి, మార్చి 26(జనంసాక్షి)**
పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను బాధితులకు సిఈఐ ఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి 10 మంది బాధితులకు చింతపల్లి స్టేషన్ పరిధిలో ఎస్సై ముత్యాల రామ్మూర్తి అందజేశారు..ఈ సందర్భంగా ఎస్సై రామ్మూర్తి మాట్లాడుతూ ఎవరైనా వారి సెల్ ఫోన్ ను పోగొట్టుకున్న , దొంగతనానికి గురైన అట్టి ఫోన్ వివరాలు సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగలరని.ఈ పోర్టల్ ద్వారా తిరిగి మొబైల్ పొందే అవకాశం ఉందని. ఈ అవకాశమును ప్రజలు సద్వినియం చేసుకోవాలని సూచించారు.

# ''ముత్తిరెడ్డిగూడెం రైతుల గోస పట్టదా?

## ○ బ్రిడ్జి కట్టకుండా పైపులు తీసేయడం అన్యాయం!



**○కాలువ దాటడానికి బ్రిడ్జి నిర్మాణం చేపట్టకుండా కాలువలో ఉన్న పైపులను తొలగించాలన్న ప్రతిపాదనను స్థానిక ఎమ్మెల్యే, అధికారులు విరమించుకోవాలి**

**○బ్రిడ్జి నిర్మాణం చేయకుండా పైపులను తొలగిస్తే గ్రామ ప్రజలందరూ కలిసి కాలువను పూడ్చడానికి కూడా వెనకాడం**

**○సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా హెచ్చరిక**

**భువనగిరి రూరల్, మార్చి 26 (జనంసాక్షి)**
ముత్తిరెడ్డిగూడెం గ్రామంలోని రైతుల వ్యవసాయ పొలాల మధ్యన నుంచి బస్వాపురం ప్రాజెక్టు నుండి ఇతర ప్రాంతాలకు నీళ్లు వెళ్ళడానికి తవ్విన కాలువను రైతులు, వృత్తిదారులు, గ్రామీణ వ్యవసాయ కూలీలు దాటడానికి, రాకపోకలు కొనసాగించడానికి బ్రిడ్జి నిర్మాణం చేపట్టకుండా కాలువలో ఉన్న పైపులను తొలగించాలన్న ప్రతిపాదనను స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి గారు, అధికారులు వెంటనే విరమించుకోవాలి సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా డిమాండ్ చేసినారు. బ్రిడ్జి నిర్మాణం చేయకుండా పైపులను తొలగిస్తే గ్రామ ప్రజలందరితో కలిసి కాలువను పూడ్చడానికి కూడా వెనుకాడబోమని వారు హెచ్చరించినారు. గురువారం భువనగిరి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో కాల్వపై బ్రిడ్జి నిర్మాణం చేయాలని, కాలువలో ఉన్న పైపులను అక్రమంగా తొలగించవద్దని గ్రామ సర్పంచ్, మాజీ సర్పంచ్, ఇతర ప్రజాప్రతినిధులు, రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులతో కలిసి కాల్వ దగ్గర నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రస్తుత ఎమ్మెల్యే గారు బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కాల్వ దగ్గర ఆందోళన చేసి ఇప్పుడేమో ఎమ్మెల్యే అయిన తర్వాత బ్రిడ్జి అవసరం లేదు పైపులను తొలగించాలని అనడం ఎట్లా కరెక్ట్ అని అన్నారు. అధికారం కోసం ఒక మాట, అధికారం చేపట్టినంక మరొక మాట మాట్లాడకుండా ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరారు. ముత్తిరెడ్డిగూడెం గ్రామంలోని 50 శాతం మంది వ్యవసాయ కూలీలకు, రైతులకు, వృత్తిదారులకు ఉపయోగపడుతున్న గుట్టలు, వ్యవసాయ భూములు, వృత్తిదారుల చేపల కుంటలు కూడా కాలువ అవతలి భాగంలో ఉన్నాయని తెలిపారు. సర్వే నెంబరు 259 లోని ప్రభుత్వ భూమిని గత 60, 70 సంవత్సరాల క్రితం వందమందికి పైగా పేదలకు ఇచ్చారని మరి ఆ భూముల దగ్గరికి కాలువ దాటి ఎలా వెళ్తారని అధికారులను ప్రశ్నించారు. గొర్ల, మేకల పెంపకము దారులు, పాడి రైతులు తమ గొర్లను, మేకలను, బర్లను, ఆవులను రోజు మేత మేపడానికి కాలువ దాటి వెళ్తారని మరి వాళ్లు కూడా ఎక్కడనుండి వెళ్లాలని అడిగారు. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కాల్వపై బ్రిడ్జిని నిర్మాణం చేపడతామని కాలమెల్లదీససారని, ఈ ప్రభుత్వం కూడా రెండు సంవత్సరాల నుండి ఇదిగో అదిగో బ్రిడ్జి అని చెప్పి ఇప్పుడేమో మాట తప్పుతున్నారని విమర్శించారు. బ్రిడ్జి నిర్మాణం చేయకుండా ప్రజలను ఇబ్బందుల పాలు చేసే పనులను చేపడితే చూసుకుంటూ ఊరుకునే ప్రసక్తి లేదని అవసరమైతే గ్రామ ప్రజలందరం కలిసి కాలువనే పూడుస్తామని నర్సింహ హెచ్చరించారు.

గ్రామ సర్పంచ్, మాజీ సర్పంచ్ రాంపల్లి కృష్ణ , మాకోల్ల సత్యం మాట్లాడుతూ ఇప్పటికే చాలామంది రైతులు కాలువ కోసము తమ భూములను కోల్పోయినారని అన్నారు. ఉన్న భూముల దగ్గరికి కూడా పోకుండా దారి లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా కలెక్టర్ గార్లు బాధ్యత తీసుకొని కాల్వపైన బ్రిడ్జి నిర్మాణము చేపట్టాలని, బ్రిడ్జి నిర్మాణం తర్వాతనే కాలువలో ఉన్న పైపులను తొలగించాలని వారు కోరినారు. లేకపోతే ఆందోళన, పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, గ్రామ ఉప సర్పంచ్ అందె మల్లేశం, వార్డు మెంబర్లు జక్కుల మల్లేశం, కొండమడుగు అశోక్, గజ్జి కవితా కుమార్, సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండా అశోక్, సిపిఎం శాఖ కార్యదర్శి కూకుట్ల కృష్ణ కాంగ్రెస్, టిఆర్ఎస్ నాయకులు, రైతులు, వ్యవసాయ కార్మికులు గోదాల వెంకటరెడ్డి, శెట్టి ఐలయ్య, కొండ పాండు, ఎంకర్ల పాండు, వీరేశం, రాజు, నరేష్, కొండమడుగు పోశయ్య, జహంగీర్, ఎడ్ల కిష్టయ్య, ఏశమైన నరసమ్మ, కూకుట్ల మల్లమ్మ, ఎడ్ల సరూప, కర్రే లక్ష్మి, కొండ మహేశ్వరి, నవ్య, రాగుల లక్ష్మి, పసుల కావ్య, ఏశమైన మంజుల తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

## సర్పంచ్‌ల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు సొధాని భూమన్న యాదవ్





**భువనగిరి, మార్చి 26 (జనంసాక్షి)**
రాష్ట్రంలోని సర్పంచ్ల సంక్షేమానికి ప్రభుత్వం తగిన విధంగా కృషి చేయాలి రాష్ట్ర సర్పంచుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు సొధాని భూమన్న యాదవ్ అన్నారు. గురువారం ఆయన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు కొప్పుల వెంకటరెడ్డి జిల్లా సర్పంచుల ఫోరం నేతలతో కలిసి విలేకరులతో మాట్లాడారు సర్పంచ్లకు తగిన విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులు సరిపోను కేటాయించాలని కోరారు. గతంలో పెండింగ్లో ఉన్న బిల్లులను కూడా చెల్లించాలని కోరారు. సర్పంచ్లకు ఎక్కడ ఏ ఇబ్బంది వచ్చినా తాము అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు సర్పంచ్లు అంతా గ్రామాల అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. పార్టీల కతీతంగా సర్పంచ్లు అంత రాష్ట్ర సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కొప్పుల వెంకటరెడ్డి కార్యవర్గాన్ని అభినందించారు. ఈ సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచ్ల ఫోరం నూతన అధ్యక్షుడు కొప్పుల వెంకటరెడ్డి,సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మల్లేష్ గౌడ్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు టేకుల మంజుల, సంఘం రాష్ట్ర సలహాదారులు కే రవీందర్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు తాండ్ర నారాయణస్వామి, గంగాపురం మల్లేష్, పచ్చిమట్ల మదర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల ఆక్రమణలు తొలగించాలి

**హాలియా, మార్చి 25 జనంసాక్షి:**



హాలియా మున్సిపాలిటీ పరిధిలోని అంగడి బజార్ ప్రాంతంలో రహదారులను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారు, రోడ్లపై వస్తువులు ఉంచి వ్యాపారం నిర్వహిస్తున్న వారు వెంటనే ఆక్రమణలు తొలగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి హెచ్చరించారు.ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగే విధంగా రహదారులపై అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలు మరియు వ్యాపార కార్యకలాపాలు కొనసాగుతున్నట్లు అధికారుల దృష్టికి వచ్చినట్లు తెలిపారు. దీనివల్ల రవాణా సమస్యలు, ప్రమాదాలు, సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు.రహదారులను ఆక్రమించి నిర్మించిన అక్రమ నిర్మాణాలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, వ్యాపారులు తమ దుకాణాల పరిధిలోనే వ్యాపారం నిర్వహించుకోవాలని సూచించారు. రోడ్లపై, పాదచారుల మార్గాలపై వస్తువులు ఉంచి వ్యాపారం చేయరాదని స్పష్టం చేశారు.ఈ సూచనలు పాటించని పక్షంలో మున్సిపాలిటీ చట్టాల ప్రకారం ప్రత్యేక బృందాలతో ఆక్రమణలు తొలగించబడతాయని, అందువల్ల కలిగే నష్టం, ఖర్చులు సంబంధిత వ్యక్తుల నుంచే వసూలు చేయబడతాయని హెచ్చరించారు. ప్రజల సౌకర్యం, రవాణా సజావుగా సాగేందుకు, పట్టణ పరిశుభ్రత దృష్ట్యా అందరూ మున్సిపాలిటీకి సహకరించాలని కోరారు.



# ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే ఇంటింటికి సిపిఐ

## సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
రాష్ట్రంలోని ప్రజా ప్రాధాన్యత ఉన్న సమస్యలను తెలుసుకునేందుకు ఏప్రిల్ ఒకటి నుండి పదో తారీకు వరకు ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని తీసుకున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం హుజూర్ నగర్ లో సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో సిపిఐ సందేశాన్ని ప్రతి ఇంటికి నేరుగా అందివ్వనున్నట్టు తెలిపారు. ప్రజా సమస్యలను తెలుసుకోవడం, ప్రభుత్వాలకు పరిష్కారాలు సూచించడం, ప్రభుత్వ వైఫల్యాలు, సిపిఐ విధానాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీను, కొప్పోజు సూర్యనారాయణ, దేవరం మల్లేశ్వరి, దొంతగాని సత్యనారాయణ, జడ శ్రీనివాస్, యల్లావుల రమేష్, కందుల వెంకటేశ్వర్లు,చేన్న గాని సైదులు, జడ వెంకన్న, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మల్లపురాజపల్లి లో భూ వివాదంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ పలువురికి గాయాలు

**నాంపల్లి,మార్చి, 26(జనంసాక్షి)**





మండలంలోని మల్లపురాజుపల్లి గ్రామంలో ఆదివారం జరిగిన భూ వివాదంలో ఇరు వర్గాల మధ్య రాళ్లతో దారుణంగా దాడి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పంగ చిన ముత్తయ్య ట్రాక్టర్ తో పొలం దున్నుతుండగా అదే గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ మంటిపల్లి మణిమాల భర్త శ్రీశైలం దంపతులు ముత్తయ్య పై రాళ్లతో దాడి చేశారు. అనంతరం ముత్తయ్య ట్రాక్టర్ ఆపి రాళ్ళతో సర్పంచ్ దంపతులపై దాడి చేయడం జరిగింది. ఈ ఘటనలో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇరు వర్గాల కుటుంబీకులు నాంపల్లి పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని పరిశీలించిన అనంతరం స్థానిక ఎస్సై కే లింగారెడ్డి ఇరువర్గాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఇంటి పన్ను చెల్లింపులకు ప్రజలకు విజ్ఞప్తి



**హాలియా, మార్చి 26 జనంసాక్షి:**
హాలియా మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పన్నుల వసూళ్ల కార్యక్రమం లో భాగంగా 11వ వార్డు కౌన్సిలర్ డి. ప్రసాద్ బాబు, 10వ వార్డు కౌన్సిలర్ సలహాదారు పిల్లి ఆంజనేయులు, 12వ వార్డు కౌన్సిలర్ సలహాదారు ఎడవల్లి రంజిత్ పాల్గొన్నారు. మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో బిల్లుసేకరణ సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి బకాయిల వసూళ్లను చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి పౌరుడు తమ ఇంటి పన్ను బకాయిలతో పాటు ప్రస్తుత పన్నులు, వ్యాపార అనుమతి రుసుములను తక్షణమే చెల్లించాలని కోరారు. పన్నులు సమయానికి చెల్లించడం వల్ల మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతాయని తెలిపారు. పన్నులు ఆలస్యంగా చెల్లిస్తే అదనపు వడ్డీలు విధించబడతాయని, అందువల్ల ప్రజలు సమయానికి చెల్లించి అదనపు భారాన్ని నివారించాలని సూచించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, పరిశుభ్రత, తాగునీటి సరఫరా, వీధి దీపాల వంటి సేవల మెరుగుదలకు పన్నుల వసూళ్లు కీలకమని పేర్కొన్నారు. హాలియా మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా పన్నులు చెల్లించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# బాలల చట్టాలపై అవగాహన బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

## అవగాహన కల్పిస్తున్న సోషల్ వర్కర్ శ్రీలక్ష్మి

**పెన్ పహాడ్, మార్చి 26 (జనం సాక్షి )**
గ్రామంలో బాలల పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని గ్రామ సర్పంచ్ వగ్గు రవి, బాలల పరిరక్షణ విభాగం, సోషల్ వర్కర్ వి. శ్రీలక్ష్మి అన్నారు . గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ మిషన్ వాత్సల్య పథకం ,బాలల చట్టాలపై గ్రామ సర్పంచ్ ఒగ్గు రవి అధ్యక్షతన అవగాహన కల్పించి వివిధ శాఖల తో గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యవివాహాల నిర్మూలన, బాలలపై లైంగిక వేధింపులు నివారణ, బాలల దత్తత విధానం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, అనాథ బాలల పరిరక్షణ, చట్టాలపై అవగాహన కల్పించారు బాలలపై వేధింపులు దాడులు, అక్రమ రవాణా నిర్మూలన, జరిగినప్పుడు వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రధానోపాధ్యాయులు ఎన్ రవి, గ్రామ ఉపసర్పంచ్ గుండెబోయిన జానయ్య,, ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వప్న, పంచాయతీ కార్యదర్శి జి నాగరాజు,చైల్డ్ లైన్ కేస్ వర్కర్ డి కిరణ్, ప్రధానోపాధ్యాయులు సునీత, ఎయిడ్ఎన్జీవో మండల కమిటీ సోషల్ మొబిలైజర్ ఒగ్గు సోమన్న, ఏఎన్ఎం వీరమ్మ, ,సంఘ బంధం అధ్యక్షురాలు ఆర్. విజయలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు గుండెపునేని ఊర్మిళ, దాసరి విజయ, వార్డు సభ్యులు ఒగ్గు వెంకటమ్మ, సన్నాయిల సైదులు, ఒగ్గు విక్రమ్, వివో ఏలు చెనగాని మమత, వెన్నసరిత, యూత్ సభ్యులు నిమ్మల మల్లేష్, రిటైర్డ్ ఉపాధ్యాయులు రంగినేని లక్ష్మీకాంత రావు, సిఆర్పి నాగు, అధికారులు,బాలల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...



# లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేత

**కనగల్లు, మార్చి 26 (జనంసాక్షి)**
మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎస్సి, బిసి, వివిధ సామాజిక వర్గాల(80) మందిలబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను తాసిల్దార్ పద్మ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో ఆర్ ఐ సునిత,కురంపల్లి సర్పంచ్ ఓర్స్ పెంటయ్య, రేగట్టే సర్పంచ్ భారత కవిత వెంకటేశం, పగిడిమర్రి సర్పంచ్ నాగవెల్లి నాగమణి సైదులు, మాజీ సర్పంచ్ గోలి నర్సిరెడ్డి, మెరుగు శివయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, వివిధ హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

○ పెండింగ్‌లో ఉన్న విద్యార్థి వేతనాలు, ఫీజు తిరిగి చెల్లింపులు విడుదల చేయాలి..

○ ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్..




**హాలియా, మార్చి 26 జనంసాక్షి:** రాష్ట్ర బడ్జెట్‌ను సవరించి విద్యారంగానికి కనీసం 30 శాతం నిధులు కేటాయించాలని భారత విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సమాఖ్య నాయకుల అరెస్టులను నిరసిస్తూ గురువారం హాలియా కేంద్రంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆకారపు నరేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా రంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న విద్యార్థి వేతనాలు, ఫీజు తిరిగి చెల్లింపులను వెంటనే విడుదల చేయాలని తెలిపారు. రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి నియామకం చేపట్టి, విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో సుమారు 9,500 విద్యార్థి వేతనాలు, ఫీజులు పెండింగ్‌లో ఉన్నాయని, గురు కులాలు, సంక్షేమ వసతి గృహాలు, బాలికల విద్యాలయాల్లో 70 శాతం అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నా యని పేర్కొన్నారు. అదేవిధంగా పేద విద్యార్థులకు అందించే ఉత్తమ విద్యా పథకానికి సంబంధించిన బకాయిలు రూ.218 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని తక్షణమే విడుదల చేయాలని కోరారు. సమస్యల పరిష్కారం కోరిన విద్యార్థి నాయకులను ముందస్తు అరెస్టుల పేరుతో అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. విద్యా కమిషన్ సూచించిన కనీసం 18 శాతం నిధుల కేటాయింపును కూడా ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆరోపించారు. అసెంబ్లీ కార్యక్రమంలో విద్యార్థి నాయకులపై పోలీసులు దాడి చేసి గాయపరిచారని, మహిళా విద్యార్థులపై కూడా దాడులు చేయడాన్ని ఖండించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యారంగానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విభాగ కార్యదర్శి కోరే రమేష్, వర్షిత్, పండు తదితరులు పాల్గొన్నారు.



## జన గణన విధుల్లో పారదర్శకత పాటించాలి

**చింతపల్లి, మార్చి 26(జనంసాక్షి)** జనగణన వీధుల్లో పారదర్శకత పాటించాలని ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యదర్శి కాశి రెడ్డి కృష్ణా రెడ్డి, అన్నారు.జన గణన-2027 విధుల కేటాయింపులో సర్వీస్ సీనియార్టీని పరిగణలోకి తీసుకొని ఉపాధ్యాయులకు విధులను కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చింతపల్లి మండల శాఖ డిమాండ్ చేశారు.ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మార్వో విజయలక్ష్మి కి సంబంధించిన వినతి పత్రాన్ని అందజేశారు...ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శిలు కాశి రెడ్డి కృష్ణా రెడ్డి, కోట్లయాదగిరి మాట్లాడుతూ దేశానికి అత్యంత కీలకమైన జనగణన కార్యక్రమంలో ఉపాధ్యాయుల బాధ్యతల కేటాయింపులు పూర్తిగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం సీనియార్టీ ప్రాతిపదికన, హాబిటేషన్ వారిగా జరగాలని స్పష్టం చేశారు. ఈవిషయమై తహసిల్దార్ పి. విజయలక్ష్మి సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వ నిబంధనల కు అనుగుణంగా తగుచర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సిలువేరు నారాయణ, ఉపాధ్యక్షులు బుడిగపాక వెంకటేశం ,ప్రధాన కార్యదర్శి ముసుగు ఆనంద్ బాబు, పాల్గొన్నారు.

## బ్లూ,బ్లాక్, గ్రీన్, షర్ట్స్ కవాతును విజయవంతం చెయ్యండి:డా:పిడమర్తి రవి



**నల్లగొండ ప్రతినిధి,జనంసాక్షి:** నల్గొండ టౌన్ క్లాక్ టవర్ సెంటర్ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి కార్యాలయంలో బ్లూ బ్లాక్ గ్రీన్ షట్ కవాత్ క రపత్రం విడుదల చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి హాజరై మాట్లాడుతూ ఏప్రిల్ 14 డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని దళిత, బహుజన, మైనారిటీ, గిరిజనులు అందరూ ఏకమై ఈ కవాతును విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు,ఈ కవాతు ఎల్బీ స్టేడియం బాబు జగ్జీవన్ రావు విగ్రహం నుంచి డాక్టర్ బాబాసాహేబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం వద్దకు ఈ కవాతు ఉంటుందని తెలిపారు,ప్రధానమైన అంశాలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు పెన్షన్లు కూడా మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా ఎస్సీ రిజర్వేషన్లను 20 శాతం పెంచి అందులో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అన్నారు,బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎస్టీలకు 12శాతం,మైనార్టీలకు12 శాతం రిజర్వేషన్లు మలు జరిపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు సంక్షేమ సమితి రాష్ట్ర నాయకులు కురుపాటి సుదర్శన్,మాతంగి అమర్,కత్తుల వంశీ,మాదిగ జేఏసీ యూత్ రాష్ట్ర అధ్యక్షులు నక్క మహేష్, కట్టెల శివ,మాదిగ విద్యార్థి యూనివర్సిటీ నాయకులు జోగు గణేష్,దేవరకొండ నరేష్ చందు నాయక్, సతీష్ ,శంకర్, జైచందన్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నిసంగి విద్యాసాగర్ విజయం



**భువనగిరి టౌన్, మార్చి 26 (జనం సాక్షి)** భువనగిరి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో నిసంగి విద్యాసాగర్ అధ్యక్షుడిగా విజయం సాధించారు. వైస్ ప్రెసిడెంట్‌గా ఎస్. శారద, జనరల్ సెక్రటరీగా మేడబోయిన యాదగిరి, జాయింట్ సెక్రటరీగా సురేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పదాధికారులను సీనియర్ న్యాయవాదులు అభినందించారు. శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్, గోదా వెంకటేశ్వర్లు, బొబ్బురి హరినాథ్, బొమ్మ వెంకటేష్, వి.వి. గౌడ్ తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఎన్నికల అధికారి జిట్టా భాస్కర్ రెడ్డి, సిద్ధి రాములు, శివ కిరణ్ తదితరులు ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు.

## భూములు కోల్పోయిన రైతులకు పరిహారం

**చింతపల్లి, మార్చి 26(జనం సాక్షి)** చింతపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో వర్కాల గ్రామము ప్రభుత్వ భూమి సర్వే నెం.173 కు సంభందించి భూ-సేకరణ జరిగి భూములు కోల్పోయిన 17 మంది పట్టేదారులకు ప్రభుత్వము తరఫున నష్టపరిహారము చెక్కులను దేవరకొండ శాసన సభ్యులు నేనవత్ బాలు నాయక్ అందజేస్తారు.

## తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అన్నపర్తి జ్ఞాన సుందర్ ఎన్నిక



**తుంగతుర్తి మార్చి 26 (జనంసాక్షి)** తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వరుసగా రెండోసారి అన్నపర్తి జ్ఞాన సుందర్ ఎన్నికయ్యారు గతంలో ఒకసారి కలుపుకొని మొత్తంగా 3 సార్లు ఎన్నికయ్యారు, ఈ మేరకు గురువారం తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి,ఈ ఎన్నికల్లో న్యాయవాది తాళ్ల పెళ్లి సత్యనారాయణ, మరియు న్యాయవాది అన్నపర్తి జ్ఞాన సుందర్ లు అధ్యక్ష పదవికి పోటీ పడగా మొత్తం 16 మంది సభ్యుల్లో ఇద్దరికీ సమానంగా ఓట్లు వచ్చాయి, దీంతో ఎన్నికల అధికారిగా విధులు నిర్వర్తించిన న్యాయవాది వజీర్ టాస్ వేయగా అన్నపర్తి జ్ఞాన సుందరకు అధ్యక్ష పదవి వరించింది, ఆయన ఇన్నిక పట్ల పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీ సీతారాముల కల్యాణోత్సవాల్లో వైభవంగా మహా కుంభాభిషేకం

✧ముఖ్య అతిథిగా మాధవానంద సరస్వతీ స్వామి

✧శ్రీరామ నామస్మరణతో మారుమ్రోగిన ఆలయ ప్రాంగణం



**భూదాన్ పోచంపల్లి, మార్చి 26 (జనంసాక్షి):** మండలంలోని శివారెడ్డి గూడెం గ్రామంలో శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయ 24వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న శ్రీ సీతారాముల కల్యాణోత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా గురువారం మహా కుంభాభిషేకాన్ని ఆలయ చైర్మన్ మేకల రామకృష్ణారెడ్డి, మంజులదేవి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, వేదఘోషలు, మంగళ వాయిద్యాల నడుమ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం అంతా శ్రీరామ నామస్మరణతో మారుమ్రోగింది. ముఖ్య అతిథిగా శ్రీ గురు మదనానంద ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ మాధవానంద సరస్వతీ స్వామి పాల్గొని భక్తులకు ఆధ్యాత్మిక సందేశం అందిస్తూ ఆశీర్వచనాలు ప్రసాదించారు. దేవాలయ అర్చకులు చేర్వేల శశికాంత శర్మ, చేర్వేల సంతోష్ కుమార్ శర్మ శాస్త్రోక్తంగా కుంభాభిషేకం, ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. కుంభాభిషేకం సందర్భంగా ఆలయ గోపురం, విగ్రహాలపై పవిత్ర జలాలతో అభిషేకం చేయగా, ఆ దృశ్యాన్ని వీక్షించేందుకు భక్తులు ఆసక్తి కనబరిచారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి మహామంగళహారతి నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొక్క మల్లారెడ్డి, ఉపసర్పంచ్ చిలుకల సంతోష్ యాదవ్, దేవాలయ వైస్ చైర్మన్ వారాల వెంకటరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వారాల రామచంద్రారెడ్డి, కోశాధికారి బొక్క మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి మేకల చొక్కారెడ్డి, ప్రచార కార్యదర్శి దుంపల ముని భగవాన్, సంయుక్త కార్యదర్శి మేకల రవీందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు వారాల వాసుదేవ రెడ్డి, చిలుకల మల్లేష్, మేకల రామ లింగారెడ్డి, వంగేటి సత్తిరెడ్డి, వారాల రాజగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## పెండింగ్ లో ఉన్న 8500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి:పి డిఎస్ యు డివిజన్ అధ్యక్షులు పులి రాఖి

**కోదాడ, మార్చి 26 (జనంసాక్షి):** ఇంజనీరింగ్, డిగ్రీ, పీజీ విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు, రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలోని ఇంజనీరింగ్, డిగ్రీ, పీజీ విద్యా సంస్థల బంద్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగాపిడి ఎస్ యు డివిజన్ అధ్యక్షులు పులి రాఖి పాల్గొని మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం పెండింగ్ ఫీజులను విడుదల చేయకపోవడం వలన విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు వారి మేనిఫెస్టోలో విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తామని విద్యార్థులకు అండదండగా ఉంటామని, పెండింగ్ లో ఉన్న ఫీజులను చెల్లిస్తామని ఫీజులు బకాయిలు లేకుండా ఎప్పటికప్పుడు విడుదల చేస్తామని చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడుస్తున్న విద్యార్థులకు న్యాయంగా రావాల్సిన పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ గురించి కనీసం మాట్లాడే పరిస్థితి కూడా లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగానికి 15 శాతం బడ్జెట్ కేటాయిస్తామని చెప్పి నేడు 8.2 శాతం బడ్జెట్ కేటాయించటం దేనికి నిదర్శనం అని వారు ప్రశ్నించారు. తెలంగాణ విద్యా కమిషన్ కూడా 18 శాతం నిధులు కేటాయించాలని సూచించినప్పటికీ సగం మాత్రమే బడ్జెట్ కేటాయించడం మూలంగా విద్యార్థులకు ప్రభుత్వ విద్యతో పాటు ఉన్నత విద్యలు చదువుకోలేని పరిస్థితి నెలకొంటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్ పెండింగ్ ఫీజులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు డివిజన్ నాయకులు ఉదయ్, కిరణ్, లక్ష్మణ్, నితీష్ కుమార్, గోపి, నిఖిల్, సురేష్, మహేష్, సంతోష్, రవి, విద్యార్థులు పాల్గొన్నారు.







# మానవజన్మ అద్భుతమైంది

## తల్లిదండ్రులను ఉపాధ్యాయులను గౌరవించాలి

**సూర్యాపేట(జనంసాక్షి):** మానవజన్మ అద్భుతమైందని విద్యార్థులు జీవితాన్ని వృధా చేసుకోవద్దని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు.తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించినప్పుడే జీవితానికి సార్ధకత చేకూరుతుందని అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ లో ఎస్ఎల్ఎస్ స్కాలర్స్ స్కూల్ కరస్పాండెంట్ చీకూరి సాయికృష్ణ రేవతి ఆధ్వర్యంలో రేపటి పౌరుల నిర్మాణం అనే అంశంపై భారతదేశ ప్రఖ్యాత వక్త, వ్యాపార అభివృద్ధికి వ్యూహకర్త వేణు కళ్యాణ్ చే ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.విద్యార్థులు సమయాన్ని వృధా చేసుకోవద్దని అన్నారు.జీవితం ఎంతో గొప్పదని, సెల్ ఫోన్ కు దూరంగా ఉండి లక్ష్యసాధన పై దృష్టి సారించాలని అన్నారు.పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకువచ్చేలా కృషి చేయాలని అన్నారు. విద్యార్థులను ఎలా తీర్చిదిద్దాలి, తల్లిదండ్రులకు మార్గ నిర్దేశం, ఉపాధ్యాయులను శక్తివంతం చేసేలా వేణు కళ్యాణ్ చే వ్యక్తిత్వ వికాస కార్యక్రమం ఏర్పాటు చేయటం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమం లో కౌన్సిలర్లు ప్రముఖ వైద్యులు ఊర రామ్మూర్తి యాదవ్, ఈద ప్రవీణ్, బైరు శైలేందర్ గౌడ్, ఎస్ఎల్ఎస్ స్కాలర్స్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పై ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించిన ఎస్ఐ రవీందర్



**నేరేడుచర్ల (జనంసాక్షి):** ఇతర వాహనాలను ఓవర్ టేక్ చేసేటప్పుడు జాగ్రత్తగా వెళ్ళాలి,అతి వేగంగా వాహనాలు నడపవద్దు అని ఎస్ఐ రవీందర్ అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేరేడుచర్ల మండల కేంద్రంలో ఆటో స్టాండ్ వద్ద అరైవ్ ఆలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించి ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి డ్రైవర్లకు వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవీందర్ మాట్లాడుతూ రోడ్డు ప్రయాణ సమయంలో ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారానే ప్రమాదాలు నివారించవచ్చునని తెలిపారు. రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ బాధ్యతగా నడుచుకోవాలని రోడ్డు నియమ నిబంధనలను పాటించాలని కోరారు.

# బాలల సంక్షేమం అందరి బాధ్యత



**చింతపల్లి, మార్చి 26 (జనంసాక్షి)** బాలల సంక్షేమంపై అందరూ బాధ్యత తీసుకోవాలని దేన్యతండ సర్పంచ్ ఆర్ కొండల్ అన్నారు.చింతపల్లి మండలం దేన్యతండ గ్రామపంచాయతీలో బాలల సంరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పిల్లలు స్వేచ్ఛాయుత వాతావరణంలో పెరగాలని ఆకాంక్షించారు. ఆడపిల్లలపై సోదరభావంతో ఉండాలని అన్నారు. బాలల లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2012 గురించి వివరిస్తూ ఈ చట్టం బాలలకు రక్షణ కల్పిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ యం చంద్రశేఖర్, సూపర్వైజర్ ప్రసన్న, అంగన్వాడి టీచర్ ఆర్ పద్మ, సునిత, మోతిబాయి,మహిళా సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, కిషోర పిల్లలు యూత్ పిల్లలు , ఆశ వర్కర్, స్కూల్ టీచర్స్ రాజు, హేమ, విద్యార్థిల తల్లిదండ్రులు పాల్గొన్నారు..

# వెంపటి ప్రాథమిక పాఠశాల నుండి గురుకుల పాఠశాలకు 28 విద్యార్థులు ఎంపిక

## ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రాం నరసమ్మ

**తుంగతుర్తి మార్చి 26(జనం సాక్షి)** తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు తాజాగా తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాలల్లో 5 వ తరగతి ప్రవేశాల కోసం నిర్వహించిన పరీక్ష ఫలితాల్లో ప్రాథమిక పాఠశాల నుండి 35 మంది విద్యార్థులు హాజరై పరీక్ష రాయగా ,వారిలో 28 మంది విద్యార్థులు అర్హత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామనరసమ్మ తెలిపారు ఈ మేరకు ఆమె మాట్లాడుతూమా పాఠశాల విద్యార్థులు సాధించిన ఈ విజయము మాకు మా పాఠశాలకు ఎంతో గర్వకారణమని అన్నారు.గ్రామీణ ప్రాంతంలో ఉన్నప్పటికీ పిల్లలు ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొని ఉన్నత లక్ష్యాలను చేరగలరని మరోసారి నిరూపించారని తెలిపారు. ఉపాధ్యాయులు ప్రతీ విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, నిరంతర సాధనతో ఈ ఫలితాలను సాధించినట్లు తెలిపారు.తల్లిదండ్రులు కూడా పిల్లల విద్యపై ఆసక్తి చూపడం వల్లే ఈ ఈ విజయం సాధ్యమైందన్నారు. భవిష్యత్తులో ఇంకా మంచి ఫలితాలు సాధించేందుకు పాఠశాల తరపున అన్ని విధాల కృషి చేస్తామని అన్నారు, ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భీవనపల్లి శ్రీనివాస్,మల్లెపాక రవీందర్, గుండ్ల ఆంజనేయులు,గట్టు మాధవి, నిమ్మరబోయిన నవీన, బండారు భవాని, జీడి అనిల్ కుమార్, మిట్టగడుపుల విక్రమ్, మాలోతు కృష్ణ,రామణ బోయిన మౌనిక, అబ్బగాని మంజుల,శీలోజు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలి

## అన్నారం గ్రామంలో బిఆర్ఎస్ శ్రేణుల నిరసన



**తుంగతుర్తి మార్చి 26 (జనంసాక్షి)** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేండ్లు కావస్తున్నా ఆరు గ్యారెంటీల అమలుకే దిక్కులేకుండా పోయిందని బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మండల కమిటీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య విమర్శించారు. గురువారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఆరు గ్యారెంటీల అమలుకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు . ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలను అమలు చేయలేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.రాష్ట్రంలో రేవంత్రెడ్డి పాలన దుర్మార్గం, నయవంచనతో కొనసాగుతుందని విమర్శించారు. కాంగ్రెస్ వైఫల్యాలతో ప్రజలు ఏమాత్రం సంతోషంగా లేరని పేర్కొన్నారు. ఎన్నికల హామీలు అమలు చేయకుండా ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టే ఎత్తులు వేస్తున్నదని ఆరోపించారు. ఎన్నికల ముందు మహిళలకు 2500 వందలు, వికలాంగులకు 6 వేలు, వృద్ధులకు 4 వేలు రైతులకు 15వేలు, నిరుద్యోగ భృతి విద్యార్థులకు విద్యా భరోసా కార్డు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని మోసపూరిత హామీలు చెప్పి అధికారం లోకి వచ్చి రెండున్నర ఏండ్లు అవుతున్న ఒక్కటి నెరవేర్చలేదని అన్నారు. హామీలను అమలు చేయాలనే నిబద్ధత లేకుండా మాటల గారడీతో ప్రభుత్వాన్ని నడిపేందుకు ప్రయత్నిస్తే అభాసు పాలవ్వడం తప్ప మరోటి ఉండదని తెలిపారు. ఇచ్చిన హామీలను మర్చిపోయిన ప్రభుత్వానికి ప్రతిపక్ష హోదాలో అసెంబ్లీలో ప్రవేశపెట్టబోయే ప్రైవేట్ బిల్లుకు ప్రభుత్వం మద్దతు ఇవ్వాలని అన్నారు. ఏప్రిల్ నెల ఆఖరి వరకు ఎస్సారెస్పీ కాల్వకు నీళ్లు ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరారు. రైతు భరోసా వాయిదా పద్ధతుల్లో కాకుండా ఎకరానికి 6000 చొప్పున యాసంగి పంట డబ్బులను ఒకేసారి జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, దొంగరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సోమశేఖర్, మట్టిపల్లి వెంకట్, మన్నూరు పోతరాజు, ఇసాకర్, సతీష్, బెడద రాములు, సైదులు, సరిత, బింగి మహేష్ తదితరులు పాల్గొన్నారు.